ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలుచుకున్న వారు అలాగే ప్రస్తుత చందాదారులకు పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.

అనంతపురం, రాప్తాడు, శింగనమల	:9985411608
తాడిపత్రి,	: 7659062646,
గుంతకల్లు, ఉరవకొండ,	: 9985411657,
కళ్యాణదుర్గం,	:9701120019,
రాయదుర్గం,	: 9000406723,

ఏసీఎం: 9985411154

టీడీపీ కూటమికి అనుకూల వాతావరణం

- అవినీతి.. అక్రమాలతో జనానికి దూరమైన వైసీపీ
- బటన్ నొక్కుడు తప్ప.. కనిపించని అభివృద్ధి
- గతంలో ఓడినా.. జనానికి చేరువగా టీడీపీ నేతలు
- కూటమి అభ్యర్థుల్లో సూపర్ సిక్స్ జోష్
- సర్వేలు కూడా టీడీపీ కూటమికే అనుకూలం



ఐదేళ్ల వైసీపీ పాలన చూశారు. అభివృద్ధి కనుమరుగైందని గుర్తించారు. ఒక్క చాన్స్ ఇచ్చినందుకు ఏం జరిగిందో కళ్లారా చూశారు. చైతన్యం పెరిగింది. అప్రమత్తమయ్యారు. ఇక మరోమాట లేదు.. బాబు వస్తేనే అన్నింటికీ పరిష్కారం లభిస్తుందని భావిస్తున్నారు. పోలింగ్‌కు ఇక 24 గంటలకు మించి సమయం లేదు. ఇప్పుడు జిల్లాలో ఎవరి నోట విన్నా టీడీపీ కూటమి మాటే వినిపిస్తోంది. అధికారం కూటమిదేనని ఘంటాపథంగా చెబుతున్నారు. అకృత్యాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, భూకబ్జాలు, అవినీతికి చరమగీతం పాడుతామని అంటున్నారు. ఉపాధి, ఉద్యోగాలు కోల్పోయినవారు, సొంతింటి కల చెదిరిపోయినవారు, సబ్సిడీ పరికరాలకు దూరమైన అన్నదాతలు.. పథకాల రద్దుతో నష్టపోయిన బడుగు, బలహీన, మైనార్టీ వర్గాలు.. మరీ ముఖ్యంగా ఉద్యోగులు.. ఉపాధ్యాయులు కూటమికి అనుకూలంగా పోటెత్తుతున్నారు. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రచారానికి వచ్చిన కూటమి అభ్యర్థులను ఆదరించారు. మీకే మా మద్దతు అని బహిరంగపరిచారు. జగన్ మాటలను నమ్మి మోసపోయామని.. సూపర్ సిక్స్ సుపరిపాలన కోరుకుంటున్నామని అభ్యర్థుల వద్ద తమ ఆకాంక్షలను బయట పెట్టారు.

అన్నీ మంచి శకునములే!

దుర్గం చూపు కాలవ వైపు..

రాయదుర్గం నుంచి టీడీపీ కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మూడో సారి పోటీ చేస్తున్నారు. వైసీపీ నుంచి ఏపీఐఐసీ ఛైర్మన్ మెట్టు గోవిందురెడ్డి బరిలో ఉన్నారు. 2014 ఎన్నికల్లో కాలవ విజయం సాధించి, మంత్రిగా పనిచేశారు. గత ఎన్నికల్లో ఓటమి చవిచూశారు. అయినా ఐదేళ్లు నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని, వైసీపీ అరాచకాలు, దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలపై పోరాటం చేశారు. సౌమ్యుడిగా, వివాదరహితుడిగా ప్రజలకు చేరువగా ఉంటున్నారు. మంత్రి హోదాలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఎన్నికల ప్రచారంలో వందలాది కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కూటమి మేనిఫెస్టో అన్ని వర్గాల ప్రజలను టీడీపీకి మరింత దగ్గర చేసింది. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి దూరమైంది. ఈ పరిణామాలు కాలవకు అనుకూలంగా ఉన్నాయి.



దగ్గుబాటికే అనుకూలం



అనంతపురం అర్బన్ నుంచి వైసీపీ అభ్యర్థిగా సిటింగ్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి రెండోసారి పోటీ చేస్తున్నారు. టీడీపీ కూటమి అభ్యర్థిగా రాప్తాడు మాజీ ఎంపీపీ దగ్గుబాటి వెంకటేశ్వరప్రసాద్ బరిలో దిగారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అనంత వెంకటరామిరెడ్డి నెరవేర్చలేదన్న అసంతృప్తి అర్బన్ ఓటర్లలో ఉంది. డంపింగ్ యార్డును మార్చలేదు. భూగర్భ డ్రైనేజీని నిర్మించలేదు. కేంద్ర ప్రభుత్వ నిధులతో ప్రధాన రహదారులు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకోవడం మినహా.. నగర అభివృద్ధి గురించి పెద్దగా పట్టించుకోలేదు. దీనికి తోడు ఆయనకు ఇంటిపోరు తప్పడం లేదు. వైఎస్సార్‌కు సన్నిహితమైన బీఎస్ఆర్, చవ్వా కుటుంబాలు, మైనార్టీ నేత నదీం, కీలక నాయకులు వైటీ శివారెడ్డి, రంగంపేట గోపాల్‌రెడ్డి.. ఇలా చాలామంది తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రచారాల్లోనూ వారి భాగస్వామ్యం దాదాపుగా లేదు. పదవుల్లో ఉన్న కొందరు సైతం అంటీముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. జిల్లా కేంద్రం కావడంతో ఉద్యోగులు, వ్యాపారులు వేల సంఖ్యలో ఉన్నారు. జగన్ ప్రభుత్వంపై వీరంతా వ్యతిరేకతతో ఉన్నారు. టీడీపీ అభ్యర్థి కొత్త వ్యక్తి కావడంతో ఆ వర్గాలన్నీ అనుకూలంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ రూపంలో వేలాది మంది ఉద్యోగులు వైసీపీకి వ్యతిరేకంగా ఓటు వేశారనే ప్రచారం జరుగుతోంది. సూపర్‌సిక్స్ పథకాలు దగ్గుబాటికి కలిసొచ్చే అంశం.

రాప్తాడు పరిటాలకు పదిలం

వైసీపీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, ఆయన సోదరుల దౌర్జన్యాలు, అక్రమాలు, బెదిరింపులపై నియోజకవర్గ ఓటర్లు పెదవి విరుస్తున్నారు. వారి తీరు కారణంగా మాజీ మంత్రి పరిటాల సునీతకు ఎన్నికల్లో అనుకూల వాతావరణం కనిపిస్తోంది. 2014 ఎన్నికల్లో గెలుపొందిన పరిటాల సునీత, మంత్రిగా పనిచేశారు. నియోజకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారు. గత ఎన్నికల్లో ఒక్కచాన్స్ గాలిలో పరిటాల శ్రీరామ్ ఓడిపోయారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. జాకీ పరిశ్రమను వెళ్లగొట్టి వేలాది మంది మహిళలకు ఉపాధి లేకుండా చేశారు. మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామని ఆర్భాటంగా శంకుస్థాపన చేసి.. వదిలేశారు. ఇవన్నీ వైసీపీ అభ్యర్థి ప్రకాష్ రెడ్డికి వ్యతిరేకంగా మారాయి. టీడీపీ కూటమి అభ్యర్థిగా పరిటాల సునీత పోటీ చేస్తుండటంతో నియోజకవర్గంలో మరోమారు అభివృద్ధి చూడొచ్చన్న ఆశ ఓటర్లలో కనిపిస్తోంది. రెడ్డి సామాజికవర్గం నాయకులు, కార్యకర్తలు ఆమెకు బాసటగా నిలుస్తున్నారు. ప్రచారంలో పరిటాల సునీతకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున ఆదరణ లభిస్తోంది. పరిటాల కుటుంబాన్ని గత ఎన్నికల్లో ఓడించి తప్పు చేశామనే భావన ఆ నియోజకవర్గంలోని మెజార్టీ ప్రజలలో ఉంది. సూపర్‌సిక్స్ పథకాలతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆయన సోదరుల దౌర్జన్యాలు, బెదిరింపుల కారణంగా పరిటాల సునీతవైపే ఆ నియోజకవర్గ ఓటర్లున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.



ఉరవకొండ పయ్యావులకు అండ



ఉరవకొండలో టీడీపీ కూటమి అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు ఈ ఎన్నికల్లో పెద్దగా పోటీ కనిపించడం లేదు. గత ఎన్నికల్లో రాయలసీమలోని 52 అసెంబ్లీ స్థానాలకుగానూ టీడీపీ మూడింట గెలిచింది. అందులో కేశవ్ ప్రాతినిధ్యం వహించిన ఉరవకొండ ఒక్కటి కావడం విశేషం. 1994 నుంచి కేశవ్ ఉరవకొండ నుంచి క్రమం తప్పకుండా పోటీ చేస్తున్నారు. ఇప్పటి వరకూ నాలుగుసార్లు గెలిచారు.. రెండుసార్లు మాత్రమే ఓడిపోయారు. తాజాగా ఏడోసారి పోటీ చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో త్రిముఖ పోటీ ఉంది. టీడీపీ కూటమి అభ్యర్థిగా పయ్యావుల కేశవ్, వైసీపీ నుంచి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, కాంగ్రెస్ నుంచి విశ్వ సోదరుడు మధుసూదన్‌రెడ్డి తలపడుతున్నారు. విశ్వ తనయుడిపై భూకబ్జాల ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు విశ్వా సోదరుడు మధుసూదన్‌రెడ్డికి వైసీపీలో మంచి సంబంధాలున్నాయి. ఆయన వైసీపీ ఓట్లను భారీగా చీల్చే అవకాశాలు ఉన్నాయి. వైసీపీలోని మరో ముఖ్యనేత వర్గం కూడా విశ్వాకు అనుకూలంగా పనిచేయడం లేదు. వైసీపీ అధికారంలో ఉన్నా.. హంద్రీనీవా నుంచి సాగునీరు అందించేందుకు విశ్వ చొరవ చూపలేదన్న అసంతృప్తి నియోజకవర్గ రైతుల్లో ఉంది. ఈ పరిణామాలు కేశవ్‌కు అనుకూలంగా మారనున్నాయి.

కళ్యాణదుర్గంలో సైకిల్‌దే హవా



కళ్యాణదుర్గం నియోజకవర్గం ఆదినుంచి టీడీపీకి కంచుకోట. ఈసారి ప్రముఖ కాంట్రాక్టర్ అమిలినేని సురేంద్రబాబు టీడీపీ కూటమి అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. వైసీపీ నుంచి అనంతపురం సిటింగ్ ఎంపీ తలారి రంగయ్య పోటీ చేస్తున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలుపొందిన ఉష శ్రీచరణ్.. మంత్రిగా కొనసాగుతున్నారు. ఆమెపై అనేక అవినీతి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆమెను ఇక్కడి నుంచి తప్పించి పెనుకొండ నుంచి పోటీ చేయిస్తున్నారు. ప్రజలకు మంచి సేవలందించే వ్యక్తిగా అమిలినేని సురేంద్రబాబుకు జిల్లా వ్యాప్తంగా పేరుంది. కరోనా సమయంలోనూ ఆయన అనేక సేవలందించారు. స్వయాన కాంట్రాక్టర్ కావడంతో ఆయనే సొంతంగా అభివృద్ధి పనులు చేస్తారన్న ఆశ ఆ నియోజకవర్గ ప్రజల్లో ఉంది. ప్రచారంలో దూసుకుపోతున్నారు. వేలాది కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. తలారి రంగయ్య ఎంపీ అయినా.. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. నియోజకవర్గంలోని కొన్ని బలమైన సామాజికవర్గాలు ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో కళ్యాణదుర్గంలో సైకిల్ హవా సాగుతుందని ప్రజలు చెప్పుకుంటున్నారు.

అశ్మిత్‌కు ఈజీ..



తాడిపత్రిలో జేసీ కుటుంబానికే అనుకూలత కలిపిస్తోంది. తాడిపత్రి జేసీ కుటుంబం కంచుకోట. అక్కడ ఓటమి ఎరుగరు. కానీ 2019 ఎన్నికల్లో మాజీ ఎంపీ దివాకర్‌రెడ్డి తనయుడు జేసీ పవన్‌రెడ్డి ఎంపీ అభ్యర్థిగా, జేసీ అశ్మిత్‌రెడ్డి తాడిపత్రి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీచేశారు. ఒక్క చాన్స్ వేవ్‌లో ఇద్దరూ ఓడిపోయారు. వైసీపీ అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. రాష్ట్రంలో ఏకైక టీడీపీ మున్సిపల్ ఛైర్మన్‌గా జేసీ ప్రభాకర్‌రెడ్డి రికార్డు సృష్టించారు. ఈ ఎన్నికల్లో మరోసారి అశ్మిత్, పెద్దారెడ్డి పోటీలో ఉన్నారు. నియోజకవర్గ, మున్సిపాలిటీ అభివృద్ధిని పెద్దారెడ్డి విస్మరించారు. ఒకప్పుడు తాడిపత్రి మున్సిపాలిటీకి జాతీయ స్థాయి అవార్డు దక్కింది. ప్రస్తుతం దయనీయంగా ఉంది. మున్సిపల్ ఛైర్మన్ హోదాలో జేసీ ప్రభాకర్‌రెడ్డి ఏ నిర్ణయం తీసుకున్నా ఎమ్మెల్యే అడ్డుకోవడమే దీనికి కారణం. గ్రానైట్ పరిశ్రమ కుదేలు కావడానికీ ఎమ్మెల్యే ఒంటెద్దు పోకడలే కారణం. వందలాది పరిశ్రమలు మూతపడి.. వేలాది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఈ ఎన్నికల్లో గ్రానైట్ పరిశ్రమల యజమానులు, కార్మికులు అశ్మిత్‌వైపు నిలబడ్డారు. పెద్దారెడ్డిని అంటిపెట్టుకున్న నాయకులు కొందరు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. అశ్మిత్ రెడ్డికి ఇవన్నీ సానుకూలం.

శింగనమలలో శ్రావణిపై సానుభూతి



ఎస్సీ రిజర్వుడు నియోజకవర్గం శింగనమలలో టీడీపీ కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ పట్ల ప్రజల్లో సానుభూతి కనిపిస్తోంది. గత ఎన్నికల్లో ఆమె ఓడిపోయినా.. టీడీపీ అధినాయకత్వం ఆమెకే మళ్లీ అవకాశం ఇచ్చింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి జొన్నలగడ్డ పద్మావతి గెలుపొందారు. పేరుకే ఆమె ఎమ్మెల్యే..! పెత్తనం మొత్తం ఆమె భర్త సాంబశివారెడ్డిదే. ఆయన భూముల కబ్జాలు చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అధికార పార్టీ సామాజికవర్గంలోని కొందరికి పట్టం కట్టడంతో ఇతర సామాజికవర్గం నేతలు అసంతృప్తితో దూరమయ్యారు. ఎస్సీ నియోజకవర్గమైనా.. దళిత నేతలకు ప్రాధాన్యం ఇవ్వలేదు. దీంతో ఆ వర్గాలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నాయి. దీంతో జొన్నలగడ్డ పద్మావతికి కాకుండా... ఆమె భర్త ఆలూరు సాంబశివారెడ్డి దగ్గర పని చేసే వీరాంజనేయులుకు ఈ సారి టిక్కెట్ ఇచ్చారు. పార్టీలో పనిచేసిన దళిత నాయకులకు టిక్కెట్ ఇవ్వకపోవడం ఆ సామాజికవర్గ నేతలను మరింత అసంతృప్తిలోకి నెట్టింది. ఈ పరిణామాలు శ్రావణికి కలిసిరానున్నాయి. గత ఎన్నికల్లో ఓడినా.. ఆమె నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. పార్టీ ముఖ్య నేతలు, శ్రేణులు కలిసికట్టుగా శ్రావణి కోసం శ్రమిస్తున్నాయి.

గుమ్మనూరుకు గుంతకల్లులో అవకాశం



గుంతకల్లు నియోజకవర్గం నుంచి అనూహ్యంగా టీడీపీ కూటమి అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం బరిలోకి దిగారు. కర్నూలు జిల్లా ఆలూరుకు చెందిన ఆయన.. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలుపొందారు. జగన్ మంత్రివర్గంలో చోటు సంపాదించారు. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో వైసీపీని వీడి టీడీపీలోకి చేరారు. గుంతకల్లు టిక్కెట్‌ను దక్కించుకున్నారు. గుంతకల్లు నియోజకవర్గంలో గుమ్మనూరు సామాజిక వర్గం వాల్మీకులు అధికంగా ఉన్నారు. వైసీపీ నుంచి సిటింగ్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మరోసారి పోటీలో ఉన్నారు. ఐదేళ్లలో ఆయన ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు. ఇచ్చిన హామీలనుకూడా నెరవేర్చలేదు. ఇసుక, మట్టి మాఫియాలో ఎమ్మెల్యే బంధువులు కీలక పాత్ర పోషించారన్న ఆరోపణలు ఉన్నాయి. కొండలు, గుట్టలను కాజేసి రూ.కోట్లు దోచుకున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇవన్నీ గుమ్మనూరుకు కలిసొస్తున్నాయి. మరోవైపు సూపర్ సిక్స్ పథకాలు ఉండనే ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ప్రజలు గుమ్మనూరుకు అవకాశమిచ్చే పరిస్థితులు మెండుగా ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

మీ ఆడబిడ్డను.. ఆదరించండి..!



గెలిపిస్తే మీ సేవకురాలినౌతా

టీడీపీ కూటమి శింగనమల అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ

'ఒక్క అవకాశం ఇవ్వండి.. మీ అందరి మన్ననలు పొందేలా సేవ చేస్తాను. అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందరికీ చేరువ చేస్తాను..' అని శింగనమల నియోజకవర్గ ప్రజలకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ విన్నవించారు. అక్రమంగా సంపాదించుకునేందుకు తాను రాజకీయాలలోకి రాలేదని అన్నారు. తన తాత, దివంగత టీడీపీ నేత బండారు నారాయణస్వామి నియోజకవర్గంలో పేద ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధన కోసం రాజకీయాలలోకి వచ్చానని అన్నారు. నియోజకవర్గ ఆడబిడ్డగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, గెలిచాక ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో చేసి చూపిస్తానని అన్నారు. 2019లో తమ పార్టీ అధినేత చంద్రబాబు తనకు టిక్కెట్ ఇచ్చారని, అప్పట్లో ప్రజలు ఓడించినా తాను బాధపడలేదని అన్నారు. తాను ఏమిటో నిరూపించుకోవాలన్న పట్టుదలతో ఐదేళ్లు ప్రజల కోసం పోరాటం చేశానని అన్నారు. అందుకే తనకు చంద్రబాబు నాయుడు మరో అవకాశం ఇచ్చారని, ప్రజలు కూడా ఒక్కసారి అవకాశం ఇవ్వాలని విన్నవించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులు ఇసుక దొంగ అని, అతనిపై అనేక కేసులున్నాయని అన్నారు. అలాంటి వ్యక్తిని చట్టసభలకు పంపితే నియోజకవర్గాన్ని దోచేస్తారని అన్నారు. ప్రజలు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు. ఆ వివరాలు..

● ఎన్నికల ప్రచారం ఎలా సాగింది..? ప్రజల స్పందన ఎలా ఉంది..?

శ్రావణి: అశేష జనవాహిని మధ్య ఎన్నికల ప్రచారం సాగింది. ఏ గ్రామానికి వెళ్లినా ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. టీడీపీ అధినేత చంద్రబాబు యువతకు పెద్దపీట వేస్తున్నారు. అందుకే నాకు మరోమారు అవకాశం ఇచ్చారు. ఏ గ్రామానికి వెళ్లినా తమ ఇంటి ఆడబిడ్డ వచ్చినట్లుగా ప్రజలు ఆదరించారు. వారి ఆప్యాయత జీవితంలో మరవలేనిది. నియోజకవర్గంలో గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజలు పడిన ఇబ్బందులు అనేకం నా దృష్టికి వచ్చాయి.

● సూపర్ సిక్స్ పథకాల ప్రభావం ఎలా ఉంది?

శ్రావణి: కూటమి విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో, సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయి. వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో ఎలాంటి పసలేదని, మరోసారి నకిలీ నవరత్నాలు-2 విడుదల చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి నెలా రూ.1500 ఆర్థిక సాయం, మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు.. ఇవన్నీ మహిళలను మెప్పిస్తున్నాయి. రూ.4 వేల పింఛన్, డీఎస్సీపై తొలి సంతకం తదితరాలు అన్ని వర్గాలను ఆకట్టుకుంటున్నాయి. వైసీపీతో నష్టపోవడం తప్ప, ఎలాంటి ఉపయోగం లేదని ప్రజలు మేలుకున్నారు.

● జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ శ్రేణుల మద్దతు ఎలా ఉంది..?

శ్రావణి: నియోజకవర్గంలో మొదటి నుంచి జనసేన, బీజేపీ, ఎమ్మార్పీఎస్ నాకు అండగా ఉన్నాయి. వారి మద్దతుతో నేను సునాయసంగా గెలుస్తాను. ప్రచారంలో వారు ముందుండి నడిపించారు. విశేష స్పందన వచ్చింది. జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్, ప్రధాన మంత్రి నరేంద్రమోదీ క్రేజ్ మాకు కలిసి వస్తాయి. ఎస్సీ నియోజకవర్గం అయిన శింగనమలలో వైసీపీ పాలనలో దళితలకు తీవ్ర అన్యాయం జరిగింది. దళిత సంఘాలు, దళితులు అంతా టీడీపీకి మద్దతు ఇస్తున్నారు.

● గెలిపిస్తే శింగనమల ప్రజలకు ఏం చేస్తారు..?

శ్రావణి: నన్ను గెలిపిస్తే రాజకీయ నేతలా కాకుండా సేవకురాలిగా పనిచేస్తాను. రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తాను. శింగనమల చెరువు లోకలైజేషన్‌కు నకిలీ జీవో ఇచ్చారు. నేను అసలైన జీవో తెప్పిస్తాను. చట్ట సభలో తీర్మానం చేయించి, బిల్లు పాస్ చేయిస్తాను. ఉద్యాన రైతులకు రాయితీలు, కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేయిస్తాను. అంబేడ్కర్ భవనం నిర్మిస్తాం. జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయిస్తాం. శింగనమలలో వంద పడకల ఆస్పత్రి ఏర్పాటు చేయిస్తాం. ప్రజలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతాను. నిత్యం అందుబాటులో ఉంటాను.

● పోలింగ్ రోజున దౌర్జన్యాలు జరిగే పరిస్థితి కనిపిస్తోంది. ఎలా ఎదుర్కొంటారు..?

శ్రావణి: ఓటమి భయంతో వైసీపీ ఇప్పటికే ఓటర్లను ప్రలోభ పెడుతోంది. లొంగని చోట బెదిరిస్తున్నారు. టీడీపీ కూటమి తరపున ఏజెంట్లు కూర్చోకుండా చేయాలని వైసీపీ నేతలు కుట్ర చేస్తున్నారు. పోలీసులు, ఎన్నికల సిబ్బందిలో కొందరు అధికార పార్టీ వైపు పనిచేస్తున్నారు. అయినా కూటమి నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేస్తున్నారు. మా గెలుపును ఎవరూ ఆపలేరు.

● ప్రచారంలో వడదెబ్బకు గురయ్యారు. ఇప్పుడు ఎలా ఉన్నారు..?

శ్రావణి: మండుటెండను లెక్కచేయకుండా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా. అందుకే వడదెబ్బ తగిలింది. మూడు రోజులపాటు ఇబ్బంది పడ్డా. అయినా నియోజకవర్గంలో టీడీపీ నేతలు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలు అండగా ఉండి ప్రచారం కొనసాగించారు. నన్ను తమ కుటుంబ సభ్యురాలిగా భావించి అండగా నిలిచారు. నా గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్టపడుతున్నారు. వారి కష్టం మరవలేనిది. **- బుక్కరాయసముద్రం**

కేసులున్నా.. ఏజెంట్‌గా ఉండొచ్చు..!



వివరాలు వెల్లడిస్తున్న కలెక్టర్ వినోద్ కుమార్

పోలీసు కేసులున్నా పోలింగ్ ఏజెంట్లుగా ఉండొచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డాక్టర్ వినోద్ కుమార్ స్పష్టం చేశారు. పోలింగ్ పక్రియలో రాజకీయపార్టీలు, అభ్యర్థులకు ఏజెంట్ల నియామకం అత్యంత కీలకమని అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్ ఏజెంటుగా కూర్చొనే వ్యక్తికి ఆ పోలింగ్ కేంద్రంలో ఓటరుగా ఉండాల్సిన అవసరం లేదని అన్నారు. చుట్టుపక్కల పోలింగ్ కేంద్రాల్లోగాని, అసెంబ్లీ నియోజకవర్గంలో ఎక్కడైనాగాని ఓటరుగా ఉంటే ఏజెంటుగా కూర్చోవచ్చని అన్నారు. ఇతర నియోజకవర్గాల వారు శుక్రవారం సాయంత్రం 6 గంటల తర్వాత ఓటు ఉన్న నియోజకవర్గానికి వెళ్లాలని సూచించారు. ఏజెంట్ల వివరాలను రాజకీయ పార్టీల అభ్యర్థులు, స్వతంత్రులు సంతకం చేసి ఆర్వోలకు ఇవ్వాలని, అక్కడి నుంచి పీఓలకు పంపుతారని తెలిపారు. ఆ తర్వాత అభ్యర్థి, ఏజెంటు కాలమ్ 10లో పోలింగ్ ఏజెంట్ వివరాలన్నీ నమోదు చేసి పంపించాలని, ఏజెంట్ పోలింగ్ కేంద్రానికి వెళ్లగా సిగ్నేచర్ మ్యాచ్ అవుతుందో లేదో చూసుకుని.. పీఓ లోపలికి అనుమతిస్తారని అన్నారు. ఏజెంట్ల విషయంలో సందేహాలు ఉంటే నియోజకవర్గాల ఆర్వోలను సంప్రదించవచ్చని సూచించారు. **- అనంతపురం టౌన్**

మేం రెడీ.. మీరు రెడీనా..?

పోలింగ్ నిర్వహణకు యంత్రాంగం సిద్ధంగా ఉందని.. ఓటర్లు తమ హక్కును సంతోషంగా వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ సూచించారు. కలెక్టరేట్‌లో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. 13వ తేదీ పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. ఓటర్ల కోసం ఎన్నికల కమిషన్ 21 యాప్‌లు అందుబాటులో ఉంచిందని, వాటిని వినియోగించుకోవాలని కోరారు. ఈఆర్వో నెట్‌యాప్‌లో ఓటరు జాబితా సమాచారం మొత్తం దొరుకుతుందని, ఎన్కోర్ యాప్‌లో పోలింగ్ మొదలు కౌంటింగ్ వరకు సమాచారం తెలుసుకోవచ్చని అన్నారు. ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌లో ఓటర్లు తమ రిజిస్టర్ పోలింగ్ కేంద్రాలను తెలుసుకోవచ్చని అన్నారు. పోలింగ్ రోజున పర్యవేక్షణ కోసం ఆర్వో కార్యాలయంలో మీడియా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేస్తున్నామని, రంగోళితో ఓటర్లకు ఆహ్వానం పలుకుతామని తెలిపారు. ఓటు వేయడం హక్కు కాదని, బాధ్యత అని తెలుసుకుని ఓటు వేయాలని సూచించారు. **- అనంతపురం టౌన్**

హద్దు మీరారో..!

ఎస్పీ అమిత్ బర్దర్



అనంతపురం క్రైం, మే 11: జిల్లాలో ఈనెల 13వ తేదీ సాయంత్రం వరకు 48 గంటల పాటు ఎవరూ ఎన్నికల ప్రచార కార్యక్రమాలు, సభలు, ర్యాలీలు నిర్వహించరాదని ఎస్పీ అమిత్ బర్దర్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 13న జరిగే పోలింగ్ ప్రక్రియలో స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటర్లకు సూచించారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిబంధన మేరకు శనివారం సాయంత్రం నుంచి మద్యం దుకాణాలు బంద్ చేయించామని తెలిపారు. 13వతేదీ సాయంత్రం 6గంటల వరకు జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని, ఐదుగురికి మించి గుమికూడరాదని అన్నారు. ఎన్నికల వేళ ఏవైనా సమస్యలు ఉంటే డయల్-100, లేదా జిల్లా పోలీస్ ఎన్నికల విభాగం నంబర్ 9392918293కు తెలియజేయాలని కోరారు.



మాతృదినోత్సవం

మాతృదినోత్సవం నేడు అమ్మగురించి ఎంత చెప్పినా తక్కువ.. అమ్మను ఎంత తలిచినా మధురమే.
మీరు మా నుండి దూరమై నేటికి మూడుసంవత్సరాలు అయినను మీ మధురజ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ...
మాతృదినోత్సవ శుభాకాంక్షలతో ...

కీ.శే. ఆర్.లక్ష్మీదేవి గారు

కుమారులు - కోడళ్లు
కుమార్తెలు - అల్లుళ్లు
మరియు కుటుంబ సభ్యులు

ఎవరు గెలిచినా మీదే గెలుపు

జిల్లా స్థాయి కూపన్ నెం.4

పాఠకుని పూర్తి పేరు : ....

డోరు నెంబరు : .... వీధి పేరు : ....

గ్రామం/పట్టణం : .... మండలం : ....

జిల్లా : .... పోస్టల్ పిన్‌కోడ్ : .... ఫోన్ నెం. ....

అనంతపురం ఉమ్మడి జిల్లాలోని ఒకొక్క అసెంబ్లీ స్థానంలో ఎవరు గెలుస్తారు అనేది, మీరు ఊహించిన అభ్యర్థి ఎదురుగా గడిలో టిక్ ✔ మార్క్ చేయండి.

నియోజకవర్గం పేరు	NDA కూటమి	YSRCP	కాంగ్రెస్	ఇతరులు
1. అనంతపురం అర్బన్				
2. రాప్తాడు				
3. శింగనమల				
4. తాడిపత్రి				
5. గుంతకల్లు				
6. ఉరవకొండ				
7. కళ్యాణదుర్గం				
8. రాయదుర్గం				
9. ధర్మవరం				
10. కదిరి				
11. పుట్టపర్తి				
12. పెనుకొండ				
13. హిందూపురం				
14. మడకశిర				
మొత్తం :				

కూపన్ పూర్తి చేసి వెంటనే ఈ దిగువ అడ్రస్‌కు పోస్టు ద్వారా గానీ, పర్సనల్‌గా గానీ పంపే ఏర్పాటు చేయండి

ఆంధ్రజ్యోతి కార్యాలయం : సర్వే నెం. 239-2ఎ, బెంగళూరు బైపాస్, కక్కలపల్లి క్రాస్, అనంతపురము- 515001.

పాఠకులకు గమనిక: నిన్నటి రోజున కూపన్ నంబర్ 4 పబ్లిష్ కావల్సింది పొరపాటున కూపన్ నంబర్ 3 పబ్లిష్ అయినది వాటి స్థానంలో కూపన్ నం:4 ఈ రోజు పబ్లిష్ అయినది ఈ పొరపాటును గమనించగలరు.

నీళ్లు రాకపాయె... చెరువు ఎండిపాయె



ఇక్కడ కనిపిస్తున్నది అనంతపురం రూరల్ మండలం పాముూరాయి చెరువు. పూర్తిగా ఎండిపోయింది. ఈ దుస్థితికి నేటి పాలకులే కారణమని గ్రామస్థులు మండిపడుతున్నారు. 2009 నుంచి 2019 వరకు పరిటాల సునీత ఎమ్మెల్యే, మంత్రిగా పదేళ్ల పాటు పనిచేశారు. ఈ కాలం చెరువు ఎండకుండా ఏదో విధంగా హెచ్చెల్సీ నీటిని తెప్పించేవారని వారు చెబుతున్నారు. చెరువులో నీరు ఉండటంతో చేపల పెంపకం బాగా పెరిగి సొసైటీకి ఆదాయం చేకూరేది. భూగర్భ జలాలు పెరిగి పంటలకు నీటి ఎద్దడి లేకుండా ఉండేదని రైతులు అంటున్నారు. గత రెండేళ్లుగా చెరువుకు చుక్క నీరొచ్చింది లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీరులేక చెరువు వెల..వెలబోతోందని వారు పేర్కొంటున్నారు.

- అనంతపురంరూరల్

ఓటరు కార్డు లేకుంటే.. వీటిలో ఏదో ఒకటి..



ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఓటరు జాబితాలో ఓటరు పేరు తప్పని సరిగా ఉండాలి. అలాగే ఓటరు గుర్తింపు కార్డు ఉండాలి. ప్రస్తుతం ఓటరు స్లిప్‌లను కూడా పంపిణీ చేస్తున్నారు. అయితే ఓటరు కార్డు అందుబాటులో లేకున్నా ఎన్నికల్లో ఓటు వేసే వెసులుబాటును ఎన్నికల సంఘం కల్పించింది. పోలింగ్ రోజున సమయానికి ఓటరు కార్డు దొరక్కపోతే లేదా పోగొట్టుకుంటే ఆ సమయంలో ఓటు హక్కు అవకాశాన్ని చేజార్చుకోవద్దని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. ఓటరు నమోదు చేసుకున్న వ్యక్తులు సమయానికి ఓటు కార్డు లేకపోయినా 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఉన్నా ఓటు హక్కును వినియోగించుకోవచ్చు.

- అనంతపురం అర్బన్/ రూరల్

- ఆధార్ కార్డు
- పాన్‌కార్డు
- డ్రైవింగ్‌లైసెన్స్
- సేవా గుర్తింపు కార్డు
- ప్రత్యేక వైకల్యం ఐడీ కార్డు
- ఆరోగ్య బీమా స్మార్ట్‌కార్డు
- పాస్‌పోర్ట్
- పెన్షన్ డాక్యుమెంట్స్
- ఉపాధి హామీ జాబ్‌కార్డు
- ఎన్‌పీఆర్ కింద ఆర్జీఐ
- జారీ చేసిన స్మార్ట్ కార్డు
- బ్యాంకు, పోస్టాఫీసు పాస్‌బుక్
- ఎంపీలు, ఎమ్మెల్యేల ఎన్నికలకు అధికారులు జారీ చేసిన ప్రత్యేక గుర్తింపు కార్డులు

సోమవారం మీ కత చెప్తాం..



అనంతపురం సెంట్రల్, మే 11: సార్వత్రిక ఎన్నికలవేళ వీధివీధిన డబ్బుల గొడవలు నెలకొంటున్నాయి. వైసీపీ నాయకులు ఓట్లు కొనుగోలుకు డబ్బులు పంచడంతో డబ్బలందని వారు దూషణలకు దిగుతున్నారు. ప్రాంతాల వారిగా ఓటర్ల సంఖ్య లెక్కగట్టి ఒక్కో ఓటుకు రూ.2వేల చొప్పున పంచుతున్నారు. ఈ క్రమంలో వీధిలోని కొంతమందికి ఇచ్చి మరికొంతమందికి ఇవ్వకపోవడంతో ప్రజలు ఆగ్రహిస్తున్నారు. మాకెందుకు ఇవ్వలేదని వైసీపీ నాయకులను నిలదీస్తున్నారు. వాళ్లే ఓటర్లా? మేము కనడబడలేదా అని ప్రశ్నిస్తుండటంతో డబ్బులివ్వడానికి వచ్చినవారు అక్కడి నుంచి జారుకుంటున్నారు. మీ నాయకుడు ఎలా గెలుస్తారో మేముకూడా సోమవారం చెబుతామని ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

భలే వ్యాపారం



ఎన్నికల పోటీలో నిలబడిన అభ్యర్థులు కొంతమంది నాయకులను ఏర్పాటు చేసుకుని వారి ద్వారా డబ్బులు పంపిణీ చేస్తున్నారు. మా ప్రాంతంలో ఇంతమంది ఓటర్లున్నారు. ఇంతమొత్తం అవుతుందని సొమ్ము తీసుకువచ్చిన నాయకులు కొంతమంది ఓటర్లకే పంచి, మిగిలి సొమ్మును జేబులోకి వేసుకుంటున్నారు. పైకి మాత్రం అందరికీ పంచినట్లు అభ్యర్థులకు లెక్కలు చూపుతున్నారు. ఎన్నికల్లో నాయకులుగా చెప్పుకుని పంపిణీ పేరుతో భలే వ్యాపారం చేసుకుంటున్నారు.

లక్ష ఎకరాలకు నీరెక్కడ తోపూ..!



- పేరూరు డ్యాంను నీరుగార్చారు..
- పరిహారం కోసం రైతుల ఎదురుచూపు
- నీరు ఇచ్చానని ఊదరగొడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



ఆత్మకూరు, మే 11 : పేరూరు డ్యాంకు నీళ్ల ఇచ్చి రాప్తాడు నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తానని ఎన్నికల ముందు మాయ మాటలు చెప్పిన ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఒక్క ఎకరాకు కూడా నీళ్ల ఇవ్వలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరూరు డ్యాంను నీరుకార్చడమే కాకుండా మూడు డ్యాంల పేరుతో పంగనామాలు పెట్టారని మండిపడుతున్నారు. ఐదేళ్లపాలనలో సొంత గ్రామం తోపుదుర్తి డ్యాం కలగానే మిగిలిపోయింది. తట్టెడు మట్టికూడా తీయలేదు.. భూములు ఇచ్చిన రైతులు పరిహారం కోసం ఎదురుచూసి అలసిపోయారు. పేరూరు కాలువ పనులు వైసీపీ అధికారంలోకి రాగానే నిలిచిపోయాయి. రాప్తాడు నియోజకవర్గంతో పాటు పరిసర మండలాల రైతులకు మేలు చేకూర్చేలా టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రిగా పని చేసిన పరిటాల సునీత ప్రత్యేక చొరవ తీసుకున్నారు. 2018లో ప్రభుత్వం రూ.804 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. జీడిపల్లి జలాశయం నుంచి 51 కిలో మీటర్లు కాలువ నిర్మాణం, నాలుగుచోట్ల లిఫ్టులు, నాలుగుచోట్ల జలాశయాలకు అనుమతులతో నిర్మాణానికి చర్యలు చేపట్టి సగానికి పైగా పనులు పూర్తి చేశారు. 2019లో టీడీపీ అధికారం కోల్పోవడంతో పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. కాలువ పరిధిలో కొన్ని జలాశయాలు రద్దు చేసి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి మరోసారి 2023 డిసెంబరులో చెన్నేకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి వద్ద వర్చువల్ విధానంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డితో కాలువ పనులు, రిజర్వాయర్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టి వదిలేశారు.


వృథాగా ఉన్న లిఫ్టు గేట్లు

అసంపూర్తిగా లిఫ్టులు

జీడిపల్లి నుంచి పేరూరు డ్యాం వరకు నాలుగు లిఫ్టుల పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. ఆత్మకూరు సింగనగుట్ట దగ్గర లిఫ్టు పనులు నిలిచిపోయాయి. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు పనులు ప్రారంభించారు. కోనాపురం, బాలవెంకటాపురం వద్ద లిఫ్టు పనులు చేయాల్సి ఉంది. వైసీపీ అధికారంలోకి రాగానే పేరూరుడ్యాం కాలువ పనులు మరుగున పడ్డాయి. ప్రారంభంలో కొంత మంది కాంట్రాక్టర్లు పనులు చేశారు. వారికి బిల్లులు ఇవ్వకపోవడంతో పనులు నిలిపేసి వెళ్లిపోయారు. దీంలో కాలువ పనులు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందగా మారాయి.

రైతులకు అందని పరిహారం

రైతులు తమ భూముల్లో కాలువ పనులు జరిగితే పంటలుకు అనుకూలంగా ఉంటుందని కోటి ఆశలు పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలోకి రాగానే రైతులు ఆశలపై నీళ్ల చల్లారు. కాలువ పనులకు స్వచ్ఛందంగా భూములు ఇచ్చినా ఫలితం లేకుండా పోయింది. దీంతో ఐదేళ్ల గడిచినా పనులు చేయలేదు. రైతులకు డబ్బులు ఇవ్వలేదు. సాగునీటి కోసం లక్షలు విలువ చేసే భూములును కాలువ కోసం ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వం పూర్తిగా వదిలేయడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి నెలకొంది. భూమి సాగుకు పనికి రాకుండా కాలువ తవ్వి వదిలేశారు.

పరిహారం డబ్బులు రాలేదు



మా పొలంలో కాలువ పనులుపూర్తి చేశారు. ఇప్పటికీ డబ్బులు రాలేదు. ఆరు ఎకరాలు పొలం కాలువకు ఇచ్చాం. నీళ్లవస్తాయని ఆశపడినా ఫలితం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టించుకొనేవారు లేరు. కాలువ పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలి. నాతో పాటు చాలామంది రైతులు చాలామంది స్వచ్ఛందగా కాలువ కోసం భూములు ఇచ్చాం.

- అక్కులన్న, ఆత్మకూరు

కలగానే ముట్టాల డ్యాం




ముట్టాల గ్రామంలో డ్యాం నిర్మాణం కలగానే మిగిలిపోయింది. డ్యాం వస్తుందని ఆశపడ్డాం, కాగితాలకే పరిమితం చేశారు. వైసీపీ అధికారంలోకి రాగానే రైతులను డ్యాం పేరుతో ఊరించారు. తర్వాత వదిలేశారు. భూగర్భజలాలు తగ్గిపోయి పంటలు పండించుకొనే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజలను మోసగించే పనులు చేస్తే సహించరు. రైతులను మోసం చేయడం మంచిదికాదు.

- చిన్న అక్కులప్ప, ముట్టాల

ప్రతి పనికీ కప్పం కట్టాల్సిందే..!

- కళ్యాణదుర్గంలో దోచేసి.. పెనుకొండకు..
- గెలిస్తే సొంత పార్టీ నాయకులపైనే కేసులు
- మంత్రి ఉష శ్రీచరణ్‌పై మండిపడుతున్న వైసీపీ నేతలు



హిందూపురం, మే 11 : గతంలో ఏ ప్రభుత్వంలో జరగని అవినీతి అక్రమాలు, భూదందాలు, కబ్జాలు, ఈ ఐదేళ్లలో జరిగాయి. వైసీపీ నాయకుల ఆగడాలకు జనం విలవిలలాడారు. ఈ పరిస్థితుల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలను బదిలీ చేశారు. ఎన్నో చోట్ల ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచినా, ఓడినా వారి స్థానాల్లోనే పోటీచేసేవారు. ఈసారి జగన్‌రెడ్డి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు. 2019 నుంచి 2023 వరకు నియోజకవర్గాల్లో సామంత రాజులుగా ఏలిన వైసీపీ ఎమ్మెల్యేలపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో కొంత మందిని వదులుకోలేక మరో నియోజకవర్గానికి బదిలీ చేశారు. అలాంటి బదిలీనే పెనుకొండలో ప్రస్తుతం వైసీపీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఉషశ్రీ పరిస్థితి. ఈమె కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యేగా గెలుపొంది, మంత్రిగా కూడా కొనసాగుతున్నారు. ఆ నియోజకవర్గంలో ప్రతి పనికి కప్పం కట్టాల్సిందే. ఆఖరికి సొంత పార్టీ నాయకులను కూడా వదల్లేదు. ఎవరైనా ఎదురు చెబితే వారిపై కేసులు పెట్టించారు. ఈ పరిస్థితుల్లో ఆ నియోజకవర్గంలో సొంత పార్టీ నాయకులు తీవ్రస్థాయిలో అసమ్మతిరాగం వినిపించడంతో అధిష్ఠానం ఈమెను పెనుకొండకు పంపింది. ఇక్కడ మంత్రిగా పనిచేసిన శంకరనారాయణను అనంతపురం పార్లమెంట్‌కు బదిలీ చేసింది. అక్కడి చెత్త తీసుకొచ్చి ఇక్కడ వేసినంత మాత్రాన బంగారం ఎలా అవుతుందని సొంత పార్టీ నాయకులతోపాటు ప్రతిపక్ష పార్టీలు, సామాన్యులు ప్రశ్నిస్తున్నారు.

కళ్యాణదుర్గాన్ని దోచేసి..

ఉషశ్రీచరణ్ 2019లో ఎమ్మెల్యేగా గెలుపొందినప్పటి నుంచి కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పలు రకాలుగా దోచేశారు. ఇసుక, మట్టి, భూదందాలు, ఏ చిన్న పనిచేయాలన్నా ఆమెకు కొంత మొత్తం సమర్పించుకోవాల్సిందేనని సొంత పార్టీ నాయకులే అధిష్ఠానానికి ఫిర్యాదు చేశారు. నియోజకవర్గంలో వందలాది ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. లేఅవుట్ వేయాలన్నా, భూమి కొనాలన్నా, ఇళ్ల నిర్మించుకోవాలన్నా ఆమెకు కప్పం కట్టాల్సిందే. లేదంటే అధికారులను ఉసి గొలిపి ఏదో కొర్రిపెట్టి పనులు అడ్డగించడం సర్వసాధారణమైంది. ఈ పరిస్థితుల్లో అధిష్ఠానం గుర్తించి పెనుకొండకు బదిలీ చేశారు. ఇక్కడికి వచ్చిన కొద్దిరోజులకే ఇలాంటి వాటికి శ్రీకారం చుట్టారు. నియోజకవర్గానికి వచ్చి రాగానే తాడిపత్రికి చెందిన ఓ రియల్టర్ లేఅవుట్ వేస్తుంటే అందులో తక్కువ ధరకు ప్లాటు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చారు. వారు ససేమిర అనడంతో రాత్రికి రాత్రే తన అనుచరులు లేఅవుట్‌లో నాటిన రాళ్లను పెకలించినట్లు ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది అధికారుల ద్వారా భూములకు సంబంధించి కొల్లగొట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఇంతలోనే ఎన్నికల నోటిఫికేషన్ రావడంతో దానికి పులిస్టాప్ పడినట్లు పెనుకొండలో చర్చనీయాంశంగా మారింది. దీంతోపాటు పెనుకొండ నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులపై కక్రపెత్తనం సాగిస్తోంది. ఎన్నికల నోటిఫికేషన్ ముందే ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల సందర్భంగా సొంత సామాజిక వర్గానికి చెందిన, ఇక్కడ పనిచేసిన ఎమ్మెల్యే శంకరనారాయణ పేరు బోర్డుపై ఉంటే తట్టుకోలేని మనస్తత్వం మంత్రిదంటూ ఆ కులస్థులే విమర్శిస్తున్నారు. అనతి కాలంలోనే పెనుకొండ నియోజకవర్గంలో సామంతరాజులాగా వ్యవహరించడం ప్రారంభించారు. ఇక్కడ కూడా అధికార పార్టీకి చెందిన బలమైన సామాజికవర్గాన్ని అణగదొక్కేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. దీంతో ఇదే విషయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి కూడా ఓ ముఖ్య నాయకుడు తీసుకెళ్లాడు.

ప్రతిపనికీ కప్పం కట్టాల్సిందే..

పెనుకొండలో ఆమె గెలవకూడదని కళ్యాణదుర్గంకు చెందిన వైసీపీ నాయకులే ఇక్కడికి వచ్చి వారి బంధువులు, స్నేహితుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఆమె ఒక వేళ గెలిస్తే పెనుకొండ నియోజకవర్గాన్ని దోచేస్తుందంటూ చెబుతున్నారు. అటెండర్ ఉద్యోగి బదిలీ కావాలన్నా, ఆమెకు ముడుపులు సమర్పించుకోవాలని, ప్రతిపనికి కప్పం కట్టాల్సిన పరిస్థితి వస్తుందంటూ హెచ్చరిస్తున్నారు. గత 15రోజులుగా కళ్యాణదుర్గానికి చెందిన పదుల సంఖ్యలో నాయకులు ఇక్కడికి వచ్చి ఆమె పనితీరు, అక్కడ బీసీ వర్గీయులతో పాటు సొంత పార్టీ నాయకులకు పెట్టిన ఇబ్బందులను చెబుతున్నారు. ఒకవేళ పెనుకొండలో తిష్టవేస్తే ఇల్లు కట్టాలన్నా, భూమి కొనాలన్నా, లేఅవుట్ వేయాలన్నా, ఆఖరికి రైతు బోరువేసుకోవాలన్నా ఆమెకు తెలియకుండా చేయడానికి వీలుండదంటూ చెప్పుకుంటున్నారు. ఏది ఏమైనా కళ్యాణదుర్గం దందాలను పెనుకొండకు బదిలీ చేశారంటూ జనం చర్చించుకుంటున్నారు.


ఖాకీలపై ఉత్తుత్తి ప్రేమ

- జగన్ పాలనలో పోలీసులకు సకాలంలో అందని రాయితీలు
- పేపర్‌కే పరిమితమైన వారాంతపు సెలవులు

హిందూపురం, మే 11

నిత్యం పనిఒత్తిడితో సతమతమయ్యే పోలీసుల పట్ల సీఎం జగన్‌ది ఉత్తుత్తి ప్రేమేననే విమర్శలు వినిపిస్తున్నాయి. తాము అధికారంలోకి రాగానే పోలీసులకు అది చేస్తాం. ఇది చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసమిచ్చిన వైసీపీ నాయకులు ఏమీ చేయకుండానే ఐదేళ్ల గడిపేశారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన రాయితీలను సైతం సకాలంలో అందించకుండా మోసం చేశారని మండిపడుతున్నారు. పోలీసులకు అందాల్సిన జీపీఎఫ్, సెరెండర్ సెలవులు, అరియర్స్ సకాలంలో అందక ఇబ్బందిపడ్డారు. ప్రస్తుతం పోలింగ్ సమీపిస్తున్న వేళ పోలీసులను తమవైపు తిప్పుకునేలా గట్టి ప్రయత్నం చేశారు. ఇప్పటివరకు ఇవ్వని సెరెండర్ సెలవుల సొమ్మును గతవారం బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. దీనిద్వారా పోలీసుల్లో తమపై ఉన్న వ్యతిరేకతను తగ్గించుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పోలీసులకు ఉల్లాసం, ఉత్సాహం కరువైంది. గతంలో యోగ, మానసిక ప్రశాంతతకు శిక్షణా తరగతులు నిర్వహించే వారు. ప్రస్తుతం అవన్నీ ఏవీ అమలు కావడం లేదు. ముఖ్యంగా 2019 ఎన్నికల సందర్భంగా పోలీసులకు వారంతపు సెలవులు అమలు చేస్తామని ఇచ్చిన హామీ ఇంతవరకూ నెరవేరలేదు. సెలవులు లేకపోవడంతో పోలీసులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

గాలిలో దీపంలా పోలీసుల ఆరోగ్యం



టీడీపీ పాలనలో పోలీసుల ఆరోగ్య భద్రతపై ప్రధాన దృష్టిపెట్టారు. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసుల పక్షపాతిగా వ్యవహరించారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీస్‌శాఖ సంక్షేమా నికి రూ.15కోట్లు కేటాయించారు. ఏడాదికి రెండుసార్లు ముందస్తుగా మెగా ఆరోగ్య పరీక్షలు చేయించారు. నిపుణులైన వైద్యులతో జిల్లా పోలీస్ కార్యాలయం వద్దే పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు నిర్వహించారు. ముందస్తుగానే వ్యాధి తీవ్రతను గుర్తించి అందుకు అనుగుణంగా వైద్య పరీక్షలు అందించారు. పోలీసులతోపాటు వారి కుటుంబాలకు పరీక్షలు నిర్వహించారు. కానీ వైసీపీ పాలనలో ఇవేవీ అమలు కాలేదు. దీంతో వారి ఆరోగ్యం గాలిలో దీపంలా మారింది.

విచ్చలవిడిగా వైసీపీ పంపకాలు

వలంటీర్లు, బయటి వ్యక్తులతో పంపిణీ... స్థానిక నాయకుల అసంతృప్తి



బుక్కరాయసముద్రం, మే 11: మండుటెండలో సాగిన ఎన్నికల ప్రచార పర్వానికి తెర పడింది. సోమవారం పోలింగ్ జరగనుండడంతో శింగనమల నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తున్నారు. గత నాలుగు రోజుల నుంచే ఒక్కో ఓటుకు రూ.1000 నుంచి 1500 వరకు పంపిణీ చేశారు. మందుబాబులకు కావాల్సిన మద్యం పంపిణీ చేస్తున్నారు. దీంతో అనేక గ్రామాల్లో మందుబాబులు మత్తులో తూగుతున్నారు. యువతకు పది మంది కలిసి పట్టణాల్లో బార్లలో డిన్నర్ చేసుకోవడానికి ఒక గుంపునకు రూ. 20వేల వరకూ ఇస్తున్నారు. క్రికెట్ క్రీడాకారులకు క్రీడాసామగ్రి పంపిణీ చేస్తున్నారు. శింగనమల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకు చెందిన ప్రైవేట్ కళాశాల విద్యార్థులచే వలంటీర్లు గుర్తించిన వారికి నగదును పంపిణీ చేస్తున్నారు. బయట ప్రాంతాల నుంచి వచ్చిన వారితో నగదు పంపిణీ చేయడంతో స్థానిక వైసీపీ నేతల్లో అసంతృప్తి పెల్లుబుకుతోంది. పది సంవత్సరాల నుంచి పార్టీలో పనిచేస్తున్నామని, అధికారంలో ఉన్న ఐదేళ్లలో ఏ చిన్నపాటి సాయం కూడా చేయలేదని ఎమ్మెల్యేపై వైసీపీ స్థానిక నాయకులు రగిలిపోతున్నారు. ప్రస్తుతం నగదు పంపిణీలో తమకు కనీస గౌరవం ఇవ్వలేదని మండిపడుతున్నారు. ఎన్నికల రోజున పోలింగ్ వ్యవహారాలు పట్టించుకోకుండా ప్రశాంతంగా ఇంట్లోనే ఉండాలని స్థానిక నాయకులు నిర్ణయించుకున్నట్లు తెలిసింది.

కౌన్సిలర్‌కు రూ. 5 లక్షలు ఇవ్వాల్సిందే..!

హిందూపురం అర్బన్, మే 11: మా ఊరిలో బయటి వ్యక్తుల పెత్తనం ఏమిటని హిందూపురం పట్టణానికి చెందిన వైసీపీ కౌన్సిలర్లు నాయకులతో గొడవకు దిగినట్లు సమాచారం. ఐదు సంవత్సరాలుగా పార్టీకి కష్టపడితే మమ్మల్ని నమ్మకుండా బయటి వ్యక్తులకు పెత్తనం కట్టడమేంటని నిలదీసినట్లు ప్రచారం జరుగుతుంది. అదే విధంగా ఒక్కో కౌన్సిలర్‌కు రూ. 5 లక్షలు ఇస్తేనే పని చేస్తామని వైసీపీ నాయకులకు కొంత మంది కౌన్సిలర్లు ఖరాకండిగా చెప్పినట్లు తెలిసింది. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేయాలని నోటుతో ప్రభావితం చేయాలని ప్రతి వార్డులో జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. శుక్రవారం రాత్రి పట్టణ పరిధిలోని మోడల్ కాలనీలో ఓటుకు రూ. 2 వేలు చొప్పున అందించాలని సూచించారు. కాలనీలో తక్కువ ఇవ్వడంతో స్థానికులు గొడవకు దిగినట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన కాలనీ వాసులు మాకు మీ డబ్బు వద్దు ఇక్కడ నుంచి వెళ్లి పోవాలని, లేని పక్షంలో ఫొటోలు, వీడియోలు తీసి, పోలీసులకు, ఎన్నికల అధికారులకు అందచేస్తామని హెచ్చరించినట్లు వైసీపీ నాయకులే చర్చించుకున్నారు. దీంతో డబ్బు పంపకాలు ఆపివేసి మరుసటి రోజు పంచుదామని, కాలనీ వాసులను సముదాయించి అక్కడ నుంచి వెనుతిరిగినట్లు తెలిసింది.

కొండ గుట్టలను కొల్లగొట్టారు..!

అనంతపురం రూరల్, మే 11

అధికార పార్టీ నాయకుల అక్రమ మట్టి రవాణా దెబ్బకు కొండ, గుట్టలు కనుమరుగవుతున్నాయి. ఐదేళ్ల కాలంలో మట్టి మాఫియా యథేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగించింది. అడ్డు చెప్పే అధికారులు లేకపోవడంతో కోట్ల సొమ్మును జేబుల్లో నింపుకున్నారు. అనంతపురం రూరల్ మండలంలోని ఉప్పరపల్లి, చియ్యేడు, క్రిష్ణంరెడ్డిపల్లి, నరసనాయునికుంట, మన్నీలా తదితర ప్రాంతాలను అధికార పార్టీ నాయ కులు మట్టి అక్రమ రవాణాకు కేంద్రాలుగా చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

- యథేచ్ఛగా అధికారపార్టీ నాయకుల మట్టి అక్రమ రవాణా

టిప్పర్ మట్టి రూ. రెండు వేలు

అనంతపురం రూరల్ ప్రాంతాలు నగరానికి ఆనుకుని ఉండటం మట్టిమాఫియాకు బాగా కలిసి వస్తోంది. నగరంలో వేస్తున్న లే అవుట్లకు, ఇతరత్ర వాటికోసం మట్టిని టిప్పర్లతో తోలి జేబులు నింపుకున్నారు. టిప్పర్ రూ.1500 నుంచి రూ.2వేలకు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. దూరాన్ని బట్టి మరింత ధర పెంచి వ సూలు చేసుకున్నా రు. నరసనాయునికుంట, క్రిష్ణంరెడ్డిపల్లి, ఉప్పరపల్లి తదితర ప్రాంతాల పరిధిలోని కొండ, గుట్టలు మట్టి మాఫియా అరాచకాల కు సాక్ష్యంగా కనిపిస్తున్నాయి.


క్రిష్ణంరెడ్డిపల్లి సమీపంలో కొండను తవ్విన దృశ్యం


నరసనాయుని కుంట సమీపంలో రుషికొండను తలపిస్తున్న తవ్వకాలు

మధ్యలో అమిగోస్ తవ్వకాలు..

నాయకులు ఒక వైపు మట్టిని అక్రమంగా తవ్వి, రవాణా చేసుకుని సొమ్ము చేసుకుంటుంటే..మధ్యలో అమిగోస్ అనే కంపెనీకి ఎలాంటి అనుమతులు ఉన్నాయోగాని..కొండల్లోని మట్టిని టిప్పర్లకు..టిప్పర్లు తవ్వేస్తున్నారు. నేటికి ఈ కంపెనీ తవ్వకాలు జరుగుతున్నాయి. కంపెనీకి ఎంత వరకు అనుమతులున్నాయో ఎవరికీ తెలియని పరిస్థితి. నరసనాయుని కుంట సమీపంలో కంపెనీ తవ్వకాలతో స్థానికంగా ఉన్న కొండ మరో రుషికొండను తలపిస్తోంది. రోజుకు పదుల సంఖ్యలో టిప్పర్ల మట్టి కొండల్లోనుంచి తరలివెళ్లిపోతోంది.

మరో వెయ్యి పంపిణీకి సన్నాహాలు

- కళ్యాణదుర్గం వైసీపీకి ఓటమి భయం
- ఇప్పటికే రూ.2 వేలు పంపిణీ
- రంగంలోకి మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు





కళ్యాణదుర్గం, మే 11: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసీపీకి ఓటమి భయం పట్టిపీడిస్తోంది. ఎలాగైనా గెలవాలని, ప్రలోభాలతో ఓటర్లను మభ్యపెట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే రెండు రోజుల క్రితం ఓటుకు రూ. 2 వేలు చొప్పున ప్రతి గ్రామంలోను దాదాపు పంపిణీ పూర్తి చేశారు. మిగిలిన కొంతమందికి కూడా పంపిణీ చేస్తే విజయం మనకే వరిస్తుందన్న ధీమాతో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవర్గం భావిస్తోంది. అదనంగా మరో రూ. వెయ్యి పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. ప్రతి గ్రామంలోను ప్రధాన నాయకుడిని, వలంటీర్లను వెంటబెట్టుకుని డబ్బులు పంపిణీ చేస్తున్నారు. ఇప్పటికే ఆయా గ్రామాల ముఖ్య నాయకులతో అదనంగా మరో రూ. వెయ్యి ఇస్తే ఎలా వుంటుందని చర్చలు సాగినట్లు తెలిసింది. ఆ లెక్కన ఒక్కో మండలానికి ఎంత నగదు పంపిణీ చేయాల్సి వస్తుందోనని లెక్కలు వేసుకుంటున్నారు. ఆదివారం ఒక్క రోజు మాత్రమే వుండటంతో వైసీపీ అసమ్మతి వాదులను బుజ్జగించి నోట్లతో ఎరవేయడమే ప్రధానంగా ముందడుగు వేస్తున్నారు. దాంతో పాటు టీడీపీ అసమ్మతి వాదులపై కూడా ప్రత్యేక దృష్టి సారించి ఎలాగైనా బేరం చేసి వైసీపీ వైపు తిప్పుకోవాలనే ఆలోచనలో వున్నారు. ఇప్పుడు ఏ గ్రామంలో చూసినా అర్ధరాత్రి 12 దాటినా ఎన్నికల వాతావరణంతో వాహనాల రద్దీ కనిపిస్తోంది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం బలహీనంగా వున్న మండలం వైపే ప్రధాన దృష్టి సారించారు. ఇప్పటికే వారి వద్ద ఓ జాబితా వుంచుకుని దాని ఆధారంగా ఫోన్లలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు మంతనాలు సాగిస్తున్నారు. ఈ డబ్బు చాలకపోతే అదనంగా మందు బాటిళ్ల ఇచ్చేందుకు కూడా ప్రయత్నాలు సాగుతున్నాయి. ఏదిఏమైనా కళ్యాణదుర్గం వైసీపీ ప్రలోభాల పర్వం జోరందుకున్నాయి.

జన కేతనం
ఆంధ్రజ్యోతి
అనంతపురం
శ్రీ సత్యసాయి
ఆదివారం 12 మే 2024

పదండి.. ఓటేసొద్దాం..

ఓటు హక్కు వినియోగానికి కదిలిన యువదండు

"తొలి ఓటు వేయడానికి యువదండు సొంతూళ్లకు కదిలింది. సార్వత్రిక ఎన్నికలు సోమవారం జరగనుండటంతో ఆయా విద్యా సంస్థలు కూడా విద్యార్థులకు సెలవు ప్రకటించాయి. దీంతో డిగ్రీ, పీజీ, బీటెక్, ఎంటెక్, ఎంబీఏ వంటి కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు కళాశాలల నుంచి వారి ఊర్లకు తరలివెళ్లారు. అధిక సంఖ్యలో విద్యార్థులు తొలిసారిగా ఈ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. తమ భవిష్యత్తు కోసం పాటుపడే నాయకులనే ప్రజా ప్రతినిధులను ఎన్నుకోవాలని నిశ్చయించుకున్నట్లు వారు పేర్కొంటున్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే వారిని ఎన్నుకోకపోతే కష్టపడి చదివిన చదువులు, సర్టిఫికెట్లు పనికి రాకుండా పోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు."

- అనంతపురం సెంట్రల్

తొలిసారి ఓటు వేస్తున్నా: లలిత, డిగ్రీ, ఇల్లూరు



సోమవారం జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా ఓటు వేయనున్నాను. శాసనసభ, పార్లమెంట్‌లో విద్యార్థుల సమస్యలపై గళంవిప్పే ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు ఓటువేసే అవకాశం తొలిసారిగా దక్కడం ఆనందంగా ఉంది. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఓటు వేయాల్సిన అవసరముంది.

ఈ క్షణాలు మరువలేనివి: తేజేశ్వర్, డిగ్రీ, సూగేపల్లి



మొదటిసారి ఓటు వేయబోతున్న క్షణాలు మరువలేనివి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరచే నాయకులనే ఎన్నుకోవాలి. ఎన్నికల్లో మాయమాటలకు తలొగ్గకుండా విద్యార్థులకు మేలు చేసే ప్రభుత్వాన్ని ఎన్నుకునేలా ఓటు హక్కును వినియోగించుకోవాలి.

అవగాహన రావాలి: గంగోత్రి, డిగ్రీ, నరసాపురం



ఓటు వినియోగంపై విద్యార్థుల్లో అవగాహన రావాలి. అప్పుడే ఎన్నికల్లో సరైన అభ్యర్థులకు ఓటువేస్తారు. అన్నీ చేశామని, ఇంకా చేస్తామని మోసపూరిత హామీలకు, వాస్తవ పరిస్థితులను బేరీజువేసుకోవాలి. కొత్త ఓటరుగా బాధ్యతాయుంగా ఓటు వేసి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలి.

మార్పు అనివార్యం: ఆశాబీ, పీజీ



ఈ సార్వత్రిక ఎన్నికల్లో వేలాదిగా యువత వేయనున్న ఓటుతో రాష్ట్రంలో మార్పురానుంది. పరిశ్రమలు నెలకొల్పి, ఉద్యోగాలిచ్చే ప్రభుత్వం ఏర్పడాలని మేం ఆశిస్తున్నాం. ఈ క్రమంలో ప్రతి విద్యార్థి ఓటు వేయడానికి వారి ఊర్లకు తరలివెళ్తున్నారు. ఉన్నత విద్యనభ్యసిస్తున్న విదార్థులు ఓటుతో ప్రభుత్వ ఏర్పాటును శాసించనున్నారు.

సాగనంపాల్సిందే: అనిల్‌కుమార్, బీటెక్, తాడిపత్రి



ఇంజనీరింగ్ విద్యనభ్యసించినా అనేకమందికి ఊళ్లలో పని చేయాల్సిన దుస్థితి కల్పించిన ప్రభుత్వాన్ని సాగనంపేందుకు విద్యార్థులు సిద్ధంగా ఉన్నారు. ప్లేస్‌మెంట్స్‌ను కల్పించాలంటే పరిశ్రమలు, ఐటీ సంస్థలను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. కొన్ని సంవత్సరాలుగా అలాంటి చర్యలు తీసుకున్న పాపానపోలేదు.

ఓటే భవిష్యత్తు: రేఖ, ఎంబీఏ, వైజాగ్



ఐదేళ్లకు ఒకసారి నిర్వహించే సార్వత్రిక ఎన్నికల్లో వినియోగించుకునే ఓటే విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. ప్రైవేట్ సంస్థలకు సమానంగా ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగాలు లభించడంలేదు. కొన్ని సంవత్సరాలుగా ప్రైవేట్ సంస్థల్లోనూ ఉద్యోగాలు దొరకడంలేదు. యువతకు జాబ్‌లిచ్చే ప్రభుత్వాన్ని ఎన్నుకుంటాం.

సమస్యలకు పరిష్కారం.. : హేమంత్‌కుమార్, ఎంబీఏ



అభివృద్ధిని పరుగులుపెట్టించి ప్రజలకు సమాన సంక్షేమాన్ని అందించే మంచి ప్రభుత్వాన్ని విద్యార్థులు ఎన్నుకోనున్నారు. విద్యార్థుల సమస్యలపై చర్చించి వాటిని పరిష్కరించే వారినే ప్రజా ప్రతినిధులుగా చట్టసభలకు పంపేలా సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేస్తాం. దీంతో విద్యావ్యవస్థ పటిష్టపడి విద్యార్థులకు న్యాయం జరుగుతుంది.

రారాజులా ఒక్కరోజు: నిఖిల్‌భూషణ్, ఎంబీఏ, అనంతపురం



ఎన్నికల రోజు ఓటువేసే ప్రతి విద్యార్థి రారాజే. ప్రజాప్రతినిధులను ఎన్నుకునే అవకాశం ఒక్క ఓటుతోనే సాధ్యం. అభ్యర్థుల గుణగణాలు, వారి సేవాదృక్పథం, విద్యార్హత వంటివి ప్రజా ప్రతినిధి సమర్థతను తెలియ జేస్తాయి. అన్నిటినీ పరిశీలించి ఓటు వేస్తాం.

ప్రణాళిక ఉన్న వారికే..: గంగాధర్, పీజీ




నాణ్యమైన ఉన్నత విద్యనందించి, సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ మంజూరుచేసేలా ప్రణాళికున్న ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసే వారికే ఓటు వేస్తాం. లేకుంటే పరీక్షలు రాయాలన్నా, సర్టిఫికెట్స్ పొందాలన్నా నో డ్యూస్ సర్టిఫికెట్‌తో ఇబ్బందులు పడాల్సివస్తుంది. ఇలాంటి సమస్యలకు ఓటుతో చెక్‌పెట్టాలి.

కొత్తకొత్తగా ఉంది: అరవింద్, బీటెక్, ఉరవకొండ



రాష్ట్రాన్ని పాలించే నాయకులను మేము కూడా ఎన్నుకోబోతున్నామన్న భావన కొత్తకొత్తగా అనిపిస్తోంది. గతంలో ఓటువేసి చూపుడు వేలిపై ఉన్న సిరా చుక్కను చూపేవాళ్లను ఆశ్చర్యంగా చూశాం. ఇప్పుడు అవకాశం మాకు వచ్చింది. అందుకే ప్రస్తుత పాలన మార్పు దిశగా పోలింగ్ కేంద్రాల వైపు అడుగులు వేస్తున్నాం.

సైలెంట్ ఓటింగ్‌పై గంపెడాశలు



పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో పార్టీల అభ్యర్థులు చివరి ప్రయత్నాల్లో నిమగ్నమయ్యారు. మరోవైపు అభ్యర్థుల్లో టెన్షన్ పెరిగిపోతోంది. ప్రధానంగా సైలెంట్ ఓటింగ్‌పై పార్టీలు గంపెడాశలు పెట్టుకున్నాయి. ఇప్పటికే నియోజకవర్గంలో సభలు, సమావేశాలు, రోడ్‌షోలు నిర్వహించారు. ప్రచారాలు బహిరంగసభల ద్వారా జనాల్లోకి వెళ్లినప్పటికీ తమకు ఓట్లు పడతాయో లేదోనని అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా ఉరవకొండలో భిన్న రాజకీయ వాతావరణం ఉంటుంది. ఉరవకొండపైనే ప్రధానపార్టీలైన టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్ దృష్టి సారించాయి. ఇక్కడ వచ్చే మెజార్టీనే అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తుంది. అన్ని పార్టీలు ముమ్మరంగా ప్రచారం చేశాయి. ఓటర్ల మద్దతు తమకంటే తమకే అన్న నమ్మకంతో ఉన్నారు. ఇక్కడి ఓటర్ల నాడీ పట్టడం కష్టంగా మారింది. ముఖ్యంగా సైలెంట్ ఓటింగ్ కీలకంగా మారనుంది. కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి సోదరుడు మధుసూదనరెడ్డి చీల్చే ఓట్లు కీలకం కానున్నాయి. వైసీపీకి చెందిన ఓట్లే చీలే అవకాశాలు ఉన్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

- ఉరవకొండ

అక్కడి చుక్క... ఇక్కడి ముక్క



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ప్రారంభం కానున్న నేపథ్యంలో వైసీపీ నాయకులు మండల ఓటర్లకు కర్ణాటక మద్యం, ఆంధ్రా బిర్యానీ అందించి ప్రసన్నం చేసుకోవడానికి తంటాలు పడుతు న్నారు. కొన్ని గ్రామాలలో ఇంటికో కోడి, కర్ణాటక మద్యాన్ని అందించి నగదును కూడా పంపిణీ చేస్తున్నారు. దీంతో ఆయా గ్రామాలలో ఎటు చూసినా సందడి నెలకొంది. వైసీపీ నాయకులు అందిస్తున్న డిన్నర్లలో అనేక మంది యువకులు కూడా పాలుపంచుకుంటున్నారు. ఆంధ్రాలో మద్యం కొనుగోలుకు అనేక ఆంక్షలు ఉండటంతో పక్కనే ఉన్న బళ్లారి, మొలకాల్మూరు, రూపనగుడితో పాటు పలు ప్రాంతాల నుంచి విచ్చలవిడి గా మద్యాన్ని డంపింగ్ చేస్తూ పురుష ఓటర్లకు గాలం వేస్తున్నారు. గత ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా ఉండటంతో పాటు అన్ని సర్వేలు టీడీపీ కూటమియే విజేత అని చెబుతుండటంతో వైసీపీ నాయకుల్లో అలజడి నెలకొంది. ఓటర్లను ఏ విధంగానైనా తమ బుట్ట వేసుకోవాలన్న ధృడసంకల్పంతో వైసీపీ నాయకులు విచ్చలవిడిగా మద్యం, బిర్యానీ, నగదు ఆశ చూపుతున్నారు.

- కణేకల్లు

ఓటుకు పోదాం చలో..



మరూరు టోల్ ప్లాజా వద్ద బెంగళూరు నుంచి వస్తున్న కార్లు

- స్వగ్రామాలకు తరలివస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు
- మరూరు టోల్ ప్లాజా వద్ద పెరిగిన వాహనాల రద్దీ

రాప్తాడు/మడకశిర, మే 11: సాధారణంగా సంక్రాంతి పండుగ సందర్భంగా టోల్‌గేట్ల వద్ద విపరీతమైన రద్దీ ఉంటుంది. నగరాల నుంచి పల్లెలకు కార్లలో కుటుంబాలతో కలిసి వెళ్లే వారితో సందడి ఉంటుంది. కానీ ఈసారి ఎన్నడూ లేనంతగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు ఓటు వేసేందుకు స్వగ్రామాలకు తరలి వస్తున్నారు. సోమవారం జరిగే సాధారణ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు హైదరాబాద్, బెంగళూరు, చెన్నై ఇతర నగరాల్లో పని చేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర ఉద్యోగాలు కుటుంబ సభ్యులతో కలిసి ఊరి బాట పట్టారు. రాప్తాడు మండలంలోని మరూరు టోల్ ప్లాజా వద్ద ఇతర రోజుల్లో వాహనాల రద్దీ సాధారణంగా ఉండేది. శనివారం నుంచి వాహనాల రద్దీ భారీగా పెరిగింది. కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన మడకశిర నియోజకవర్గంలో ఉపాధి అవకాశాలు లేక చాలామంది బెంగళూరు, మైసూరు తదితర ప్రాంతాలకు వలస వెళ్లారు. పండుగలకు గ్రామాలకు వచ్చివెళ్లేవారు. ప్రస్తుతం ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునేందుకు తిరిగి స్వగ్రామాలకు వస్తున్నారు.

హిందూపురం అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు చాలా మంది ఓటర్లు సొంత ఊర్లకు చేరుకున్నారు. మిగిలిన వారు సోమవారం పోలింగ్ ప్రారంభం అయ్యే సమయానికి చేరుకుని అవకాశం ఉంది. ఐదేళ్ల కిందట ఒక్క చాన్సు ఇచ్చినందుకు ఉన్న ఊర్లో ఉపాధి లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి పొట్టపోసుకుంటున్న తాము ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామంటున్నారు. తమ ఓటును ఉపాధి కల్పించి, సుపరిపాలన అందించే వారికి వేయాలనే పట్టుదలతో రెండు రోజుల ముందే హైదరాబాదు, బెంగళూరు, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాల నుంచి హిందూపురం చేరుకున్నారు.



హిందూపురం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల సందడి

ఓటు వేసేందుకు ఊరికి వస్తున్నా



మా స్వగ్రామం గార్లదిన్నె. నేను బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నా. సోమవారం జరిగే ఎన్నికల్లో ఓటు వేసేందుకు మా ఊరికి వచ్చా. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే నాయకుడికే నా ఓటు వేస్తాను. బెంగుళూరులో పని చేసే వేల మంది ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు సొంత ఊళ్లకు వస్తున్నారు.

-మనోజ్, గార్లదిన్నె

ఓటు హక్కును వినియోగించుకోవాలి



మాది అనంతపురం నగరం. నేను బెంగుళూరు నగరంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పని చేస్తున్నా. ఓటు కోసం అనంతపురం వచ్చా. ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఉద్యోగులు భారీగా తరలివస్తున్నారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలి. మంచి నాయకుడిని ఎన్నుకోవాలి.

- రామకృష్ణ, అనంతపురం

పరిశ్రమలు ఏర్పాటు చేయాలి



స్థానికంగా ఎటువంటి ఉపాధి అవకాశాలు లేక పోవడంతో బెంగళూరుకు వెళ్లి వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్నాం. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేస్తే ఉపాధి దొరుకుతుంది. నాకు మూడు ఎకరాలు భూమి ఉన్నా వర్షాలు కురవకపోవడంతో పంటసాగు చేయలేక బీడుగా వదిలే పరిస్థితి దాపురించింది. ఎన్నికలప్పుడు స్వగ్రామానికి వచ్చి ఓటు వేసి వెళుతుంటాం.

- సుధాకర్, హేమావతి, అమరాపురం మండలం

ఏం కష్టమొచ్చింది మామా..!





అనంతపురంలో మద్యం దుకాణం వద్ద బారులుతీరిన జనం, బార్ అండ్ రెస్టారెంట్ వద్ద మందుబాబులు

పోలింగ్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను శనివారం సాయంత్రం 6 గంటలకు మూసేశారు. ఎక్సైజ్ అధికారులు సీల్ వేశారు. 13వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు తెరవరు. పోలింగ్ ముగిశాక, జిల్లా ఎన్నికల అధికారి అనుమతితో తెరుస్తామని, ఆ రోజు.. ఆ సమయానికి ఎక్కడైనా ఘర్షణ వాతావరణం నెలకొనే పరిస్థితులు ఉంటే.. కలెక్టర్ ఆదేశాల మేరకు పూర్తిగా బంద్ చేస్తామని తెలిపారు. ఇదే జరిగితే 14వ తేదీన మద్యం దుకాణాలను తెరుస్తారు. బంద్ నేపథ్యంలో అనంతపురం నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో మద్యం కోసం పలువురు ఎగబడ్డారు.



మద్యం దుకాణానికి సీలు

కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం 12 గంటలకే దుకాణాలను మూసేశారు. సిబ్బందిలో కొందరు వైసీపీ నాయకులకు పెద్ద మొత్తంలో ఒకేసారి మద్యం ఇచ్చేశారని తెలిసింది. అందుకే సాధారణ మద్యం ప్రియులకు సరుకు దొరకలేదని అంటున్నారు. కొన్నిచోట్ల నచ్చిన బ్రాండ్లు లేకపోయినా ఏదో ఒకటి ఇవ్వండి అని తీసుకెళ్లారు. ప్రభుత్వ దుకాణాల్లో మద్యం స్టాక్ లేకపోవడంతో కొందరు బార్ అండ్ రెస్టారెంట్లకు వెళ్లారు. అదనంగా డబ్బులు వెచ్చించి కొనుగోలు చేశారు.

- అనంతపురం అర్బన్

ఎన్డీఏతోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి

అనంతపురం లోక్‌సభ టీడీపీ కూటమి అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ



మర్తాడులో ప్రచారం చేస్తున్న అంబికా లక్ష్మీనారాయణ

గార్లదిన్నె, మే 11 : ఎన్డీఏ ప్రభుత్వంతోనే దేశంతో పాటు రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అనంతపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. గార్లదిన్నె, బుక్కరాయసముద్రం మండలాల్లోని గార్లదిన్నె, మర్తాడు, వెంకటాపురం, దయ్యాలకుంటపల్లి తదితర గ్రామాల్లో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అంబేడ్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత నవ్యాంధ్రప్రదేశ్‌ను చంద్రబాబునాయుడు అభివృద్ధి దిశగా పయనింపచేశాడన్నారు. గత ఎన్నికల్లో జగన్‌రెడ్డి అబద్ధపు హామీలకు ఆకర్షితులై వైసీపీకి పట్టం కట్టారన్నారు. దీంతో రాష్ట్రం 50 ఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో ఏ ఒక్క రంగం అభివృద్ధి సాధించలేదన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ శాతం పెరిగిపోయిందని తెలిపారు. సైకో జగన్ పాలనకు భయపడి పరిశ్రమలు కూడా వెనుతిరిగాయన్నారు. అసాంఘిక శక్తులు పేట్రేగిపోయాయన్నారు. దేశంలో గంజాయికి ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారిందన్నారు. నకిలీ మద్యం, మైనింగ్, శాండ్ తదితర పకృతి సంపదను వైసీపీ నేతలు పెద్దఎత్తున అక్రమంగా తరలించి వేలాది కోట్లు కొల్లగొట్టారని మండిపడ్డారు. రాష్ట్రం, మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా పాలిస్తేనే రాష్ట్రం తిరిగి అన్ని విధాలుగా అభివృద్ధి దిశగా దూసుకుపోతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు మద్దతుగా నిలవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించి దేశ, రాష్ట్ర సమగ్రావృద్ధికి పాటుపడాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంట్ స్థానాలు, 14 అసెంబ్లీ స్థానాల్లో కూటమి క్లీన్‌స్వీప్ చేయనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గేట్లుక్రిష్ణారెడ్డి, ఇల్లూరు రామాంజి, ఆవులక్రిష్ణ, పుల్లన్న, గోరకాటి వెంకటేసు, సుబ్బయ్య, శేఖర్, గోపాల్, కొడిదల రామకృష్ణ, రఘురాముడు, సూరి, ఈశ్వర్, శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్రానికి రక్షణ

డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం

టీడీపీ కూటమి పురం ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి



ర్యాలీలో మాట్లాడుతున్న బీకే

పుట్టపర్తి, మే 11 (ఆంధ్రజ్యోతి): ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలను నాశనం చేసిన జగన్ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలంటే ఎన్డీఏ కూటమి గెలవాలని హిందూపురం లోక్‌సభ టీడీపీ అభ్యర్థి బీకే పార్థసారథి కోరారు. శనివారం ఎన్నికల ప్రచారం ముగింపులో భాగంగా ధర్మవరం నియోజక వర్గం ముదిగుబ్బలో బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీకే మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఓటమి భయంతో ధర్మవరం, తగరకుంట, తోపుదుర్తిలో టీడీపీ, బీజేపీ కార్యకర్తలపై దాడులకు తెగబడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి దాడులకు భయపడేది ప్రసక్తేలేదని ఎన్నికల్లో ఎలాంటి విపత్తులు ఎదురైనా ఎదుర్కొంటామని అన్నారు. ఆంధ్రప్రజానీకమంతా ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాలంటే రాష్ట్రంలో చంద్రబాబు, కేంద్రంలో నరేంద్రమోదీ రావాలన్నారు. ఐదేళ్లుగా అరాచక పాలన సాగిస్తున్న సీఎం జగన్‌ను గద్దెదింపాలన్నారు. ప్రజలు అందరూ ఈనెల 13న జరిగే ఓటింగ్‌లో పాల్గొని రాష్ట్రం, కేంద్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలిపించాలని కోరారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వలస వెళ్లిన వారందరూ వచ్చి ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా దూసుకెళ్తుందన్నారు. హిందూపురం పార్లమెంట్‌తోపాటు అన్ని నియోజక వర్గాల్లో సంక్షేమం, అభివృద్ధి ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపుతోనే సా ధ్యమన్నారు. పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అగ్రగామి గా, ప్ర గతి పథంలో నడిపిస్తామని ఎన్డీఏ కూటమిని ఆశీర్వదించాలని కోరారు.

ష్.. ష్...

ముగిసిన ప్రచారం..మూగబోయిన మైకులు

నేడు పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రి



అనంతపురం టౌన్, మే 11: సార్వత్రిక ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ఆరు గంటలకు ముగిసింది. దీంతో ఇన్నాళ్లు నాయకుల గళాలతో హోరెత్తిన మైకులు మూగబోయాయి. గడువు ముగిశాక ఎవరైనా ప్రచారాలు సాగించినా, ర్యాలీలు చేపట్టినా, సమావేశాలు పెట్టినా చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు వినోద్‌కుమార్ హెచ్చరికలు జారీ చేశారు. ప్రచారాలు ముగియడంతో ఇక ఎన్నికల పోలింగ్ పై అధికార యంత్రాంగం దృష్టి పెట్టింది. గత మూడు నెలలుగా ఎన్నికల నిర్వహణకు యంత్రాంగం కుస్తీ పడుతూ వచ్చినా, కొత్త కలెక్టరు వినోద్‌కుమార్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి కృషి చేస్తున్నారు. ఈవీఎంల ర్యాండమైజేషన్ చేపట్టి ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఎన్నికల నిర్వహణ కు అవసరమైన పోలింగ్ అధికారులు, సిబ్బందిని నియమించారు. జిల్లాలో ఎనిమిది నియోజకవర్గాలకు కలిపి 2,236 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ నిర్వహణకు 2,472మంది పీఓలు, 2,552 మంది ఏపీఓలు, 10,208మంది ఓపీఓలను నియమించారు. వీరితో పాటు మైక్రో అబ్జర్వర్లు 544మందిని నియమించారు. వీరందరు ఆదివారం వారికి కేటాయించిన నియోజకవర్గాల కేంద్రాలకు చేరుకుంటారు. అక్కడ ఈవీఎంలు, వీవీప్యాట్లు, ఇతరసామగ్రి తీసుకుని కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు పటిష్ట భద్రత మధ్య వెళ్తారు.

రేపు ఏడు గంటల నుంచి పోలింగ్

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం ఉదయం ఏడుగంటల నుంచి మొదలై సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగుతుంది. జిల్లా వ్యాప్తంగా 2,236 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎనిమిది నియోజకవర్గాల్లో పోలింగ్ నిర్వహణకు 8,324 బ్యాలెట్ యూనిట్లు, 5,074 కంట్రోల్ యూనిట్లు, 6,188 వీవీప్యాట్లు వినియోగిస్తున్నారు.

పోలింగ్ సజావుగా జరుపుతాం

- కలెక్టరు, ఎస్పీ



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టరు, ఎస్పీ

అనంతపురం టౌన్, మే11: అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు ఏర్పాటు చేసి, పోలింగ్ సజావుగా జరగడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టరు వినోద్ కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్ తెలిపారు. కలెక్టరేట్‌లో శనివారం సీపీఎఫ్ కమాండెంట్‌లతో వారు సమీక్ష నిర్వహించారు. వారు మాట్లాడుతూ పోలింగ్ సమయంలో సీపీఎఫ్ కమాండెంట్‌ల పాత్ర చాలా కీలకమన్నారు. జిల్లాలో పలు క్రిటికల్ కేంద్రాల ను గుర్తించి అక్కడ ప్రశాంతంగా పోలింగ్ జరగడానికి కేంద్రబలగాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన అన్ని పోలింగ్ స్టేషన్‌లలోను వందశాతం వెబ్‌క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పోలింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు మీడియా, ఎన్నికల అధికారులకు పాస్‌లు జారీ చేశామని, అవి ఉన్న వారిని మాత్రమే కేంద్రాలలోకి అనుమతించాల న్నారు. ఓటర్లు, అభ్యర్థులు, ఏజెంట్లతో మర్యాదగా వ్యవహరించాలన్నారు.

ఏమప్పా.. ఎంతిచ్చినారు..?



బొమ్మనహాళ్, మే 11: ఏమప్పా సోమవారమే ఓటు వేసేది.. యా పార్టీవాళ్లు ఎంతిచ్చారప్పా.. వాళ్లేమో రూ. 1500 ఇచ్చారు. మరొకరు ఇంకా రాలేదంటున్నారు.. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమీపిస్తున్న వేళ నలుగురు ఎక్కడ కలిసినా ఇవే చర్చలు. సామాజిక, ఆర్థిక, రాజకీయాల విషయాల గురించి సంభాషణలే. హోటళ్లు, బార్బర్‌షాప్‌లు, గ్రామీణ ప్రాంతాల్లో రచ్చకట్ట దగ్గర ఏ నలుగురు కూర్చున్నా రాజకీయంపైనే చర్చ జరుగుతోంది. ఉదయం, సాయంత్రం స్థానిక రాజకీయ నాయకులతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయ అంశాలు కూడా చర్చించుకుంటున్నారు. అక్కడక్కడా వాదోపవాదాలు, సవాళ్లు కూడా కనిపిస్తున్నాయి.

ల్యాండ్ టైటిల్ చట్టం.. తుగ్లక్ చర్య

ఈ చట్టంతో భూములకూ రక్షణ ఉండదు : దగ్గుబాటి





ల్యాండ్ టైటిల్ చట్టం ప్రతులను దహనం చేస్తున్న దగ్గుబాటి ప్రసాద్,నాయకులు, టీడీపీలో చేరుతున్న నీలూరి సురేష్‌బాబు, దగ్గుబాటి శ్రీ లక్ష్మి ప్రచారం

అనంతపురం అర్బన్, మే 11 : ల్యాండ్ టైటిలింగ్ యాక్టు ఒక పిచ్చి తుగ్లక్ చర్య అని కూటమి అనంత అర్బన్ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుబాటి ప్రసాద్ మండిపడ్డారు. శనివారం స్థానిక శ్రీనగర్ కాలనీలోని అనంత అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద ల్యాండ్ టైటింగ్ చట్టం ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. జగన్‌కు వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు. దగ్గుబాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ఇది ప్రజా వ్యతిరేక చట్టమని, చరిత్రలో ఇలాంటి చట్టాన్ని ఎన్నడూ చూడలేదని అన్నారు. సోమవారం ఓటుతో వైసీపీ ప్రభుత్వాన్ని దహనం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకుడు ఈరన్న, అనంత అర్బన్ పరిశీలకుడు లక్ష్మీనారాయణ, తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు సునీత, మాజీ మేయర్ స్వరూప, టీడీపీ నాయకులు గాజుల ఆదెన్న, నూర్ మహ్మద్, రాయల్ మురళీ, సైఫుద్దీన్, పోతుల లక్ష్మీనరసింహులు, సంగా తేజస్విని, దళవాయి రమాదేవి, అయేషా పాల్గొన్నారు.

జోరుగా దగ్గుబాటి కుటుంబ సభ్యుల ప్రచారం

ఎన్నికల ప్రచారం ఆఖరు రోజైన శనివారం దగ్గుబాటి కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. స్థానిక 16, 4, 34వ డివిజన్లల్లో దగ్గుబాటి శ్రీ లక్ష్మీ ప్రచారం చేశారు. అలాగే 36వ డివిజన్‌లో దగ్గుబాటి జగన్ సతీమణి సాయిలీల, 42వ డివిజన్‌లో దగ్గుబాటి ప్రతాప్ సతీమణి అనిత ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాజారావు, రహమత్ బీ, నాయకులు చంద్రశేఖర్‌రావు, రామాంజి, మణికంఠ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి

వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, మొదటి రోడ్డు శివాలయం ట్రస్ట్ బోర్డు సభ్యుడు నీలూరి సురేష్ బాబు టీడీపీలో చేరారు. శనివారం లక్ష్మీనగర్‌లో ఎన్నికల ప్రచారంలో టీడీపీ బెస్త సాధికార సమితి రాష్ట్ర కమిటీ సభ్యుడు చేపల హరి ఆయనకు పార్టీ కండువా కప్పి టీడీపీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ విధివిధానాలు నచ్చకపోవడంతో ఆ పార్టీకి రాజీనామా చేసి టీడీపీలో చేరినట్లు సురేష్ బాబు పేర్కొన్నారు. దగ్గుబాటి గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు బోయ శ్రీనివాసులు, రామాంజి, ఆదినారాయణ, రవికుమార్, జమీర్ బాషా, గుణ శేఖర్ పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

అనంతపురంరూరల్: ఎ.నారాయణపురం పంచాయతీ ఇందిరమ్మ కాలనీ నుంచి పావులూరి వెంగల్‌రావు నాయుడు, శ్రీనివాసులు ఆధ్వర్యంలో 200మంది టీడీపీలోకి చేరారు. దగ్గుబాటి పార్టీలోకి చేరినవారికి కండువాలు వేసి ఆహ్వానించారు.

జూనియర్ పవన్‌కల్యాణ్ ప్రచారం

దగ్గుబాటికి మద్దతుగా జూనియర్ పవన్ కల్యాణ్ రాజేంద్ర శనివారం ప్రచారం చేశాడు. రాజేంద్ర హావభావాలను పవన్ కల్యాన్‌ను అచ్చుగుద్దినట్లు అనుకరిస్తూ ప్రచారం సాగించాడు. డా.బీఆర్. అంబేద్కర్ ఫ్లైఓవర్ వద్ద నుంచి ప్రారంభమైన ఆయన ప్రచారం సప్తగిరి సర్కిల్, పాతవూరు, శ్రీకంఠం సర్కిల్, టవర్‌క్లాక్, బళ్లారి బైపాస్ మీదుగా టీడీపీ అర్బన్ కార్యాలయం వరకుసాగింది. అచ్చం పవన్ కల్యాణ్‌లా ఉండే రాజేంద్రను చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు. కరచాలనం చేసేందుకు జనం పోటీ పడ్డారు. దగ్గుబాటికి ఓటు వేసి గెలిపించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.





దగ్గుబాటి జగన్ సతీమణి సాయిలీల, జూనియర్ పవన్‌కల్యాణ్ (రాజేంద్ర) ప్రచారం , దగ్గుబాటి ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ శ్రేణులు




కొత్తగాదికుంటలో పరిటాల సునీత ప్రచారంలో పాల్గొన్న మహిళలు, పరిటాల శ్రీరాం ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

అభివృద్ధి చేసేవారికే ఓటెయ్యండి

- వచ్చే నెల 4న మాజీ ఎమ్మెల్యే కాబోతున్న తోపు
- కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల సునీత

రామగిరి, మే 11: 'అభివృద్ధి చేసేవారికే ఓటేయ్యండి... 2014-19 వరకు నా పాలన చూశారు... 2019 నుంచి ఇప్పటి వరకు ప్రకాశ్ రెడ్డి పాలన చూశారు.. మీకు ఎవరు న్యాయం చేశారో.. ఎవరు అభివృద్ధి చేశారో.. ఆలోచించి ఓటేయ్యండి.. ' అని కూటమి రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రి పరిటాల సునీత ఓటర్లకు సూచించారు. శనివారం ఎన్నికల చివరి ప్రచారంలో భాగంగా ఆమె సొంత మండలమైన కొత్తగాదికుంట, మాదాపురం, నసనకోట, ముత్యాలంపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పలు గ్రామాల్లో పూలవర్షంతో.. మంగళహారతులతో ప్రజలు తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ప్రచారంలో తెలంగాణ టీడీపీ రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు తిరునగరి జ్యోత్స్న పాల్గొన్నారు. పరిటాల సునీత మాట్లాడుతూ.. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఈ ప్రాంతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, అయితే ప్రజలు గత ఎన్నికల్లో ప్రకాశ్‌రెడ్డినే గెలిచించడం చాలా బాధకల్గించిందని అన్నారు. ఈ ఐదేళ్లలో జానెడు రోడ్డు వేయని, ఒక్క చెరువుకైనా నీరు ఇవ్వని ప్రకాశ్‌రెడ్డిని వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఎందుకు నిలదీయలేదని ప్రశ్నించారు. పైగా కర్నాటక నుంచి జనాన్ని తీసుకువచ్చి ఇక్కడ రెచ్చిపోతున్నారని మండిపడ్డారు. గతంలో తోపు కుటుంబసభ్యులు పరిటాల రవీంద్ర దగ్గర చెంప దెబ్బతిన్న సంఘటన మరచిపోవద్దని హెచ్చరించారు. తాము గ్రామాలు ప్రశాంతంగా ఉండాలని కోరుకుంటున్నామని, చిచ్చుపెట్టి రాజకీయాలు చేయడం తమకు రాదని అన్నారు. ఇన్ని రోజులు అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలకు పాల్పడ్డ తోపు... జూన్ 4న తర్వాత మాజీ ఎమ్మెల్యే అవుతారని ధీమా వ్యక్తం చేశారు.

భూదోపిడీకే ల్యాండ్ టైటిలింగ్

ప్రజలు భూములను లాక్కొడానికి జగన్‌రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తీసుకొస్తున్నారని, ఈ సారి ఆయన గెలిస్తే ఇక వైసీపీ నాయకుల భూ దోపిడీకి హద్దే ఉండదని పరిటాల సునీత పేర్కొన్నారు. శనివారం నసనకోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె.. ల్యాండ్ టైటిలింగ్ ప్రతులను దగ్ధం చేశారు. ఆమె మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాప్తాడు నియోజకవర్గంలో భూదోపిడీలు సాగాయని, ఇక ఇలాంటి చట్టం వస్తే ప్రకాశ్ రెడ్డి సోదరులు లాంటి వారి దౌర్జన్యాల కు హద్దే ఉండబోదని అన్నారు. ఈ సారి వైసీపీ అధికారంలోకి వస్తే సొంత ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోతుందన్నారు.



ల్యాండ్ టైటిలింగ్ ప్రతులను దగ్ధం చేస్తున్న పరిటాల సునీత

ఆగని వలసలు

అనంతపురంరూరల్ :చివరి రోజు కూడా వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ఆగలేదు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో చెన్నేకొత్తపల్లి మండలం ప్యాదిండి, నామాల, రామగిరి మండలం ముత్యాలంపల్లి, కనగానపల్లి మండలం నరసంపల్లి, ఆత్మకూరు మండలం పాపంపల్లి, గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పరిటాల సునీత మట్లాడుతూ.. ఇంకా వైసీపీలో ఉన్న వారు కూడా అసంతృప్తితోనే ఉన్నారని, వారు టీడీపీలోకి రాకపోయినా.. ఎన్నికల్లో ఓటు ద్వారా ఎమ్మెల్యే సోదరులకు బుద్ధి చెప్తారన్నారు.

జోరుగా ప్రచారం...

రాప్తాడు / రామగిరి : రాప్తాడు మండలంలోని అయ్యవారిపల్లిలో మండల ఇన్‌చార్జ్ ధర్మవరపు మురళి సతీమణి ధర్మవరపు ధనలక్ష్మి, కుమారుడు ధర్మవరపు చేతన్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే రామగిరి మండలంలో పరిటాల కోడళ్లు పరిటాల జ్ఞాన, పరిటాల తేజస్విని ప్రచారం నిర్వహించారు. తమ స్వగ్రామమైన వెంకటాపురంలో పరిటాల సునీతతో పాటు పెద్దకోడలు పరిటాల జ్ఞాన, అదేవిధంగా కొండాపురం పంచాయతీలోని గ్రామాల్లో చిన్నకోడలు పరిటాల తేజస్విని ప్రచారం నిర్వహించారు.

వైద్యకళాశాలకు మరో ఎనిమిది పీజీ సీట్లు



హర్షం వ్యక్తం చేస్తున్న ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు

అనంతపురం టౌన్, మే 11: అనంత వైద్యకళాశాలకు కొత్తగా మరో ఎనిమిది పీజీ వైద్య సీట్లను జాతీయ వైద్య మండలి మంజూరు చేసింది. ఇందులో జనరల్ మెడిషన్ విభాగానికి నాలుగు, ఆర్థో విభాగానికి నాలుగు సీట్ల చొప్పన ఎన్ఎంసీ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాణిక్యాలరావు తెలిపారు. గతంలో ఈ కళాశాలలో అన్ని విభాగాలలో కలిసి 104 పీజీ సీట్లు ఉండగా.. ఈ కొత్త సీట్లతో ఆ సంఖ్య 112కు చేరిందన్నారు. సీట్లు మంజూరు కావడంతో ప్రిన్సిపాల్, ప్రొఫెసర్లు కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్లు డాక్టర్లు భీమసేనాచారి, ఆత్మారామ్, షంషాద్‌బేగం, సతీష్, శ్యాంప్రసాద్, పద్మ, శ్రీనివాస్, ప్రవీణ్ పాల్గొన్నారు.

చీటీల పంపిణీలో జాప్యం

బొమ్మనహాళ్, మే 11: మండలంలో ఓటర్ చీటీల పంపిణీ గందరగోళంగా మారింది. బీఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాల్సి ఉండగా కొన్ని గ్రామాల్లో వైసీపీకి చెందిన కొందరు నాయకుల చేతిలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. స్థానిక వైసీపీ నాయకులే బీఎల్‌ఓల అవతారమెత్తినట్లు సమాచారం. బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్, దేవగిరి, ఉంతకల్లు తదితర గ్రామాల్లో చీటీలను ఓటర్ల చేతులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొందరు వైసీపీకి చెందిన వారికే చీటీలను పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీంతో చాలా మందికి చీటీలు అందలేదని తెలిసింది. ఈ విషయంపై బొమ్మనహాళ్ తహసీల్దార్ రామాంజినమ్మను సంప్రదించగా బీఎల్‌ఓల ద్వారానే ఓటర్ల చీటీలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ అందలేదో వారికి బీఎల్‌ఓల ద్వారా చీటీలను పంపిణీ చేస్తామన్నారు.

బండారు శ్రావణిశ్రీని గెలిపించండి

పుట్లూరు, మే 11: శింగనమల నియోజకవర్గ కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని గెలిపించాలని మండల నాయకులు ఆయా గ్రామాల్లో శనివారం ప్రచారం చేశారు. బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణను గెలిపిస్తే మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈవీఎం నమూనాపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు.



ప్రభుత్వ మద్యం దుకాణం వద్ద బారులు తీరిన మందుబాబులు



బార్ అండ్ రెస్టారెంట్ వద్ద రద్దీ




మద్యం కోసం బార్ అండ్ రెస్టారెంట్ల వద్దకు యువత పరుగులు

ముందుచూపు

పోలింగ్ నేపథ్యంలో మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లను శనివారం సాయంత్రం 6 గంటలకు మూసేశారు. మళ్లీ వాటిని సోమవారం ఎన్నికల అనంతరం సాయంత్రం ఆరు గంటలపైన తెరుస్తారు. ఎన్నికల రోజున ఏమైనా ఘర్షణలు జరిగితే ఆ రోజు కూడా ఆ దుకాణాలు తెరవరు. ఇక మంగళవారమే ఆ దుకాణాలు తెరిచేది. దీంతో మందుబాబులు ముందుచూపుతో ఇలా శనివారం ఉదయం నుంచే మద్యం దుకాణాల వద్ద క్యూ కట్టారు. ప్రభుత్వ దుకాణాల్లో మద్యం స్టాక్ లేకపోవడంతో కొందరు బార్ అండ్ రెస్టారెంట్లకు పరుగులు పెట్టారు. దీన్ని కొందరు దుకాణాదారులు సొమ్ము చేసుకున్నారు. కృత్రిమ కొరత సృష్టించి.. అధిక ధరలకు మద్యం విక్రయించారు.

- అనంతపురం అర్బన్

వైసీపీ కార్యాలయంపై ఎంసీసీ అధికారుల దాడులు..?

ఉరవకొండ, మే 11: పట్టణంలోని వైసీపీ కార్యాలయంపై శనివారం ఎం సీసీ అధికారులు దాడులు చేశారు. ఎన్ని కల ప్రచార సమయం ముగిసినా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుడు వ లంటీర్లు, మాజీ వలంటీర్లు, ఇతరులతో సమావేశం నిర్వహించారు. ఈ విష యం ఎంసీసీ అధికారుల దృష్టికి వెళ్ల డంతో వైసీపీ కార్యాలయం వద్ద అధికారులు వెళ్లారు. ఎంసీసీ బృందంలోని వీడియో గ్రాఫర్ వీడియో తీసేందుకు ప్రయత్నించగా వైసీపీ నాయ కులు అభ్యంతరం తెలిపారు. ఎంసీసీ అధికారులతో వాదన కు దిగారు. అధికారులు అక్కడకు వెళ్లగానే వలంటీర్లు, మాజీ వలంటీర్లు అక్కడ నుంచి వెళ్లిపోయారు.

భూ సంరక్షణ చట్టంపై నిరసన



సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్న టీడీపీ నాయకులు

అనంతపురం రూరల్, మే 11: మండలంలోని రుద్రంపేట సర్కిల్‌లో భూసంరక్షణ చట్టం జీఓ నెంబరు 512 ప్రతులను టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జ్ గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం సాయంత్రం దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ బోయపాటి బాలప్ప, బీఎల్‌పీ శ్రీనివాసులు, పతకమూరి కుమార్‌నాయుడు, సీనియర్ నాయకులు శ్రీనివాసరెడ్డి, తిమ్మరాజు, చిట్టా రాముడు, నాని, ఉప్పర శ్రీనివాసులు, దాదాపీర్ పాల్గొన్నారు.

వైసీపీ ప్రచారంలో ఫీల్డ్ అసిస్టెంట్



చెన్నేకొత్తపల్లి, మే 11: మండలంలోని వెంకటంపల్లిలో ఫీల్డ్ అసిస్టెంట్ నారాయణరెడ్డి వైసీపీ నాయకులతో కలిసి శుక్రవారం ప్రచారంలో పాల్గొన్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తూ ఇంటింటి ప్రచారం చేపట్టారు.

వైసీపీ ఓటమి ఖాయం



వైసీపీ నుంచి టీడీపీలోకి చేరుతున్న కార్యకర్తలు

బుక్కరాయసముద్రం, మే11: రాష్ట్రంలో వైసీపీని ప్రజలు ఛీ కొడుతున్నారని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఓటమి ఖాయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం గ్రామ పంచాయతీలోని 50 కుటుంబాలు ఆయన ఆధ్వర్యంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరాయి. అనంతరం నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మినారాయణ గెలుపు కోసం ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కేశన్న, లక్ష్మినారాయణ, ఎస్‌నారాయణస్వామి పాల్గొన్నారు.

ఇట్లైతే ఎట్లా..?

- జగన్ పార్టీకి విద్యాశాఖ అధికారుల వత్తాసు
- ఏ మీటింగ్ పెట్టినా చర్యలు శూన్యం
- చోద్యం చూస్తున్న జిల్లా ఎన్నికల అధికారులు

అనంతపురం విద్య, మే 11: జిల్లాలో ఎన్నికల వేళ కొందరు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు జగన్ పార్టీ పట్ల స్వామి భక్తిని ప్రదర్శిస్తున్నారు. తటస్తంగా ఉండే టీచర్లు, ఇతర సిబ్బందిని ప్రలోభపెడుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించి, అధికార వైసీపీకి భజన చేస్తున్నా, ఓటర్లను ప్రలోభ పెడుతున్నా జిల్లా ఎన్నికల అధికారులుగానీ, జిల్లా విద్యాశాఖ అధికారులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

విచారణలో వైసీపీ ముద్ర ఉన్న వారే

మార్చి 31న జాతీయ రహదారి సమీపంలో ఉన్న ఓ డాబాలో ఎన్నికల విందు జరిగింది. వైసీపీ అనుబంధ ఉపాధ్యాయ సంఘం, ఇతర అనుబంధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రలోభ పెట్టడంతో...వందలాది మంది ప్రధానో పాధ్యాయులు, టీచర్లు, అధికారులు రాజకీయ విందుకు వెళ్లారు. దీనిపై 'ఆంధ్రజ్యోతి'లో కథనం వచ్చింది. అయితే విచారణకు వెళ్లిన జిల్లా విద్యాశాఖాధికారులు వైసీపీకి కొమ్ము కాచే ఉపాధ్యాయుడిని, ఒక సామాజిక వర్గం టీచర్‌ను వెంటబెట్టుకుని వెళ్లారు. దీనిపై అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాజకీయ విందుకు ముందు, వెనుక ఉండి నడిపించిన వారితో అంటకాగే టీచర్‌ను విచారణ తీసుకెళితే ఇక విచారణ ఏ స్థాయిలో ఉంటుందో ఇట్టే అర్థమవుతుంది. దీనిపై జిల్లా విద్యాశాఖాధికారులు తప్పుడు నివేదిక ఇచ్చారని జిల్లా స్థాయి ఎన్నికల అధికారులకు ఇప్పటికే సమాచారం అందింది. అయితే నెలన్నర కింద జరిగిన రాజకీయ విందుకు సంబంధించి టవర్ డంప్ నివేదిక ఇవ్వాలని అధికారులు అడిగినా ఒక డీఎస్పీ అప్పట్లో బాగా అడ్డుతగిలాడన్న విమర్శలు వస్తున్నాయి. ఆయన ఇటీవలే ఎన్నికల కమిషన్ ఆదేశాల నేపథ్యంలో బదిలీ అయ్యాడు. అయితే కొత్తగా బాధ్యతలు తీసుకున్న అధికారుల ద్వారా అయినా...టవర్ డంప్ రిపోర్ట్‌ను తెప్పిస్తారా...లేక వదిలేస్తారా అన్నది తెలియాల్సి ఉంది.



డీఈఓ కార్యాలయం

అధికారుల స్వామి భక్తి

పొలిటికల్ డిన్నర్‌లో వందలాది మంది టీచర్లను ప్రభావితం చేసి, వైసీపీకి ఓట్లు వేయాలని వంతు పాడినట్లు స్పష్టంగా తెలుస్తోంది. కొందరు సంఘాల నాయకులు ప్రత్యక్షంగా ఇందులో పాల్గొన్నారు. అయితే జిల్లా విద్యాశాఖాధికారులు మాత్రం మనకెందుకేలే అన్నట్లుగా మిన్నకుం డిపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. పొలిటికల్ డిన్నర్ నడిపిన నేతలను విచారణకు పిలిచి, ఏం జరగలేదన్నట్లు వాళ్లు రాసిస్తే....వీళ్లు ఫైళ్లు క్లోజ్ చేసేలా వ్యవహరిస్తుండటం పట్ల అనేక విమర్శలు వస్తున్నాయి. రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో జరిగిన మీటింగ్‌పై కూడా పక్కాగా సి- విజిల్ యాప్ ద్వారా ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేస్తే విచారణ చేయాలని ఆదేశాలు వచ్చాయి. అయితే అధికారులు తూతూ మంత్రంగా పిలిపించి మాట్లాడి, ఏం జరగలేద న్నట్లుగా రిపోర్ట్‌ను ఎన్నికల అధికారులకు పంపారు. ఈ పరిణామాలను పరిశీలిస్తే జిల్లా విద్యాశాఖాధికారులు జగన్ పార్టీ పట్ల స్వామి భక్తి ప్రదర్శిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

రోడ్ల విస్తరణపై నిర్లక్ష్యం




తిలక్‌రోడ్డుకు వెళ్లే రహదారిలో వాహనాల రద్దీ

అనంతపురం సిటీ : నగరంలోని శ్రీకంఠం సర్కిల్ నుంచి పాతూరుకు వెళ్లే తిలక్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటోంది. రోడ్డు విస్తరణ చేయాల్సిన ఉన్నా.. వైసీపీ పాలకులు ఏ నాడు దాని గురించి పట్టించుకోలేదు. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ మరీ ఎక్కువగా ఉండ టంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు చిన్నదిగా ఉండటంతో పాటు.. రోడ్లకు ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేస్తుండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.

సాఫ్ట్‌బాల్ క్రీడాకారులకు ముగిసిన శిక్షణ

అనంతపురం క్లాక్‌టవర్ : బెంగుళూరులో ఈనెల 14 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే జాతీయ అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఎస్కే యూనివర్శిటీ జట్టుకు వారం రోజులుగా స్థానిక అనంత క్రీడాగ్రామం ఆర్డీటీ స్టేడియంలో నిర్వహిస్తున్న శిక్షణ శనివారంతో ముగి సిందని ఏపీ రాష్ట్ర సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సీఈఓ వెంకటేశులు తెలిపారు. ఆ జట్టులో యశ్వంత్, వినయ్‌కుమార్, సింహాద్రి, లక్ష్మీకల్యాన్, చిన్న, హేమేంద్రనాథ్, వినోద్, శివకుమార్, నాగూర్‌వలీ, చిన్నమస్తాన్ బాబా, రాంబాబు,వరుణ్, వంశీ, కిషోర్‌బాబు ఉన్నారన్నారు. వీరికి ఎస్కేయూ వీసీ మస్తాన్‌రెడ్డి, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ శ్రీనివాసన్ శనివారం క్రీడా దుస్తులు పంపిణీ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జట్టు మేనేజర్, కృష్ణారెడ్డి, హెడ్‌కోచ్ వెంకటేశులు, కోచ్ పృథ్వీరాజ్ పాల్గొన్నారు.



ఎస్కేయూ సాఫ్ట్‌బాల్ జట్టు సభ్యులతో వీసీ, సీఈఓ

ఆంధ్రజ్యోతి SUNDAY CLASSIFIEDS
బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 176996

ADMISSIONS
R.R. క్రిస్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజ్‌మెంట్ కోటా సీట్ల్స కొరకు సంప్ర : 94402 89937.
AJL-186262


రోడ్డుషోలో ప్రజలకు విక్టరీ గుర్తు చూపుతున్న అమిలినేని


వృద్ధులతో అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గంలో వైసీపీ పనైపోయింది

● కూటమి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, మే 11: కళ్యాణదుర్గం నియోజకవర్గంలో వైసీపీ పనైపోయిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శనివారం కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి, మోరేపల్లి, కొత్తూరు, కుర్లపల్లి, గరుడాపురం గ్రామాల్లో అశేష జనవాహిని మధ్య రోడ్డుషో నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజలు అమిలినేనికి పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ కళ్యాణదుర్గంలో వైసీపీ ఖాళీ కాబోతోందని జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో వచ్చేది టీడీపీనేనని ఇక మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారని, వాటన్నింటికి అడ్డుకట్ట వేసే రోజులు వచ్చాయన్నారు. 13వ తేదీన ఓటు అనే ఆయుధంతో వైసీపీని ఇంటికి పంపేందుకు ప్రజలంతా సిద్ధంగా వున్నారన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నాయకుల అరాచకాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో ప్రజలందరూ విసుగు చెందారని ఆ పార్టీకి బుద్ధిచెప్పేందుకు సమయం వచ్చిందన్నారు. ఏ గ్రామంలో చూసినా వైసీపీని చీదరించుకునే స్థాయికి వచ్చిందంటే ఆ పార్టీ ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చునన్నారు. నియోజకవర్గ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, టీడీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజలు టీడీపీకి జై కొడుతూ ముందుకొస్తున్నారన్నారు. నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు తనకు ఒక్క చాన్స్ ఇవ్వాలని కోరారు. తనను గెలిపిస్తే అభివృద్ధిని కళ్లకు కట్టినట్లు చూపుతామన్నారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా పరిశ్రమలు స్థాపించి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ఆదుకునేందుకు తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. టీడీపీపై రోజురోజుకు అపూర్వ ఆదరణ పెరుగుతోందన్నారు. ఏ గ్రామంలో చూసినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. సూపర్‌సిక్స్ పథకాలు పేదలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. భావితరాల భవిష్యత్తు, కుటుంబానికి ఆర్థిక భద్రత ఇవ్వాలన్నా ఒక్క చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ అభివృద్ధి దిశగా ఆలోచించాలని అప్పుడే సమర్థవంతమైన నాయకుడిని ఎన్నుకునేందుకు అవకాశం వుంటుందన్నారు. ఓటు అనే ఆయుధంతో ఈ ఐదేళ్ల వైసీపీ పాలనకు స్వస్తి పలికి చంద్రబాబు పాలన కోరుకోవాలని విన్నవించారు. టీడీపీ హయాంలోనే మహిళలకు పెద్దపీట వేశామన్నారు. గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడవాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు పల్లె ప్రాంతాల్లో అధికంగా జీవిస్తున్నారని వారందరికీ సముచిత న్యాయం జరగాలంటే ఒక్క టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.


రోడ్డు షోకు హాజరైన అశేష జనవాహిని

రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభంజనం

● కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, మే 11: రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం కనిపిస్తోందని, ప్రజలు స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థితిని, గతిని మార్చే ఎన్నికలు 13వ తేదీన జరగబోతున్నాయన్నారు. ఐదేళ్ల జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడటానికి సిద్ధమైన ప్రజలు చేసే యుద్ధం ఎల్లుండి చూడబోతున్నామన్నారు. అర్జెంటుగా జగన్‌మోహన్‌రెడ్డిని కుర్చీ నుంచి దించాలన్న కసి, పట్టుదల అన్ని వర్గాల ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చంద్రబాబు చేతిలోనే రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు ఉందన్న నమ్మకం, విశ్వాసం ప్రజల్లో అచెంచలంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికలు చరిత్రను సృష్టించబోతున్నాయన్నారు. 1994లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏరకమైన ప్రభంజనం టీడీపీ సృష్టించిందో అలాంటి ఫలితాలు పునరావృతం కాబోతున్నట్లు తెలిపారు. భారీ మెజార్టీలు టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు దక్కబోతున్నట్లు తెలిపారు. రాయదుర్గం 50 వేల మెజార్టీ తగ్గకుండా తాను విజయం సాధించబోతున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.

వ్యాపారుల జోలికి రాకుండా చూసుకుంటా: తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు స్వేచ్ఛాయుత వాతావరణంలో వ్యాపారులు ఉన్నారని అదే వాతావరణాన్ని మళ్లీ మీకు కల్పించి, మీ జోలికి ఎవరూ రాకుండా చూసుకుంటానని కాలవ శ్రీనివాసులు అన్నారు. శనివారం ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో ఆల్ మర్చెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాయదుర్గం ప్రాంతాన్ని ఇతర ప్రాంతాలతో తీసిపోని విధంగా అభివృద్ధి చేయాలన్నదే తన కల, సంకల్పమన్నారు. చంద్రబాబు ఆశీస్సులు తనకు నిండుగా ఉన్నట్లు తెలిపారు.


మాట్లాడుతున్న కాలవ

కుటుంబీకుల ప్రచారం: కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు కోడలు కాలవ నిర్మల శనివారం పట్టణంలోని 7వ వార్డులో మామను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. కూతురు కాలవ గౌతమి కణేకల్లు మండలంలోని మాల్యం గ్రామంలో, కొడుకు కాలవ భరత్ డీ.హీరేహాళ్ మండల ఎస్‌ఆర్ కోటలో ఎన్నికల ప్రచారం నిర్వహించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తండ్రిని గెలిపించాలని కోరారు.


ప్రచారం చేస్తున్న కాలవ గౌతమి


ప్రచారం చేస్తున్న కాలవ నిర్మల

రానున్నది టీడీపీ ప్రభుత్వమే

● గుమ్మనూరు నారాయణ స్వామి


టీడీపీలోకి చేరిన వైసీపీ నాయకులతో నారాయణ స్వామి

గుంతకల్లు, మే 11: ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఏర్పడేది టీడీపీ ప్రభుత్వమని, అది తెలిసే వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు ముమ్మరమయ్యాయని ఎమ్మెల్యే అభ్యర్థి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి అన్నారు. మండలంలోని గుర్రబ్బాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాలవారిని పసుపు కండువాలతో శనివారం పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే పట్టణంలోని 18వ వార్డుకు చెందిన 30 మంది వైసీపీ నాయకులకు టీడీపీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో 18వ వార్డుకు చెందిన రాజు, భాస్కర్, మోహన్, ద్వారక, శివ, వీరేశ్, ప్రభాకర్, గుర్రబ్బాడుకు చెందిన మధుసూదన్, నాగార్జున, నాగేంద్ర, కొడారెడ్డి, హనుమేశ్, అశ్వత్థరెడ్డి, మస్తాన్ రెడ్డి, నరసింహులు, తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు బండారు ఆనంద్ పాల్గొన్నారు. గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు పట్టణంలోని 10, 26, 27 వార్డుల్లో ఎన్డీయే కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కేశవ్‌కు మద్దతుగా సినీ నటుడి ప్రచారం


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సినీనటుడు భవాని చౌదరి

ఉరవకొండ, మే 11: కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్‌కు మద్దతుగా సినీనటుడు, విలన్ భవానిచౌదరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వజ్రకరూరు మండలంలోని ఛాయాపురం గ్రామంలో టీడీపీ నాయకుడు నాగభూషణ్‌తో కలిసి కేశవ్‌కు ఓటేయాలని అభ్యర్థించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

కూడేరు: మండలంలో వైసీపీకి వరస షాక్‌లు తగులుతున్నాయి. శనివారం అరవకూరు గ్రామంలో వైసీపీ నుంచి పలువురు టీడీపీలోకి చేరారు. వీరికి పయ్యావుల శ్రీనివాసులు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


పయ్యావుల శ్రీనివాసులు సమక్షంలో చేరిన వైసీపీ నాయకులు

జగన్‌కు ఓటుతో బుద్ధి చెబుతాం

బెళుగుప్ప: దళిత ద్రోహి సీఎం జగన్‌కు ఓటుతో బుద్ధిచెబుతామని టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున అన్నారు. చివరి రోజు ప్రచారం ఊపందుకుంది. శనివారం బెళుగుప్పలోని దళిత కాలనీల్లో ఆయన టీడీపీ మేనిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. తిప్పేస్వామి, నారాయణ స్వామి, వన్నూరుస్వామి, అంగడి శ్రీరాములు, రాజేష్, మధు పాల్గొన్నారు.

మద్యానికి డబ్బు ఇవ్వలేదని ఆత్మహత్య

యాడికి, మే 11: మద్యం తాగేందుకు డబ్బు ఇవ్వలేదని శివప్రసాద్ (55) అనే వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం మండలంలోని పెద్దపేట గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు.. యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన శివప్రసాద్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శివప్రసాద్ కూలీపనులకు వెళుతూ జీవనం సాగించేవాడు. మద్యానికి బానిసైన శివప్రసాద్ శనివారం మద్యం కోసం కుటుంబ సభ్యులను డబ్బులు అడిగాడని తెలిపారు. కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపం చెందిన ఆయన ఇంటిలో ఎవరూలేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రైల్లో మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

గుంతకల్లు, మే 11: రైల్లో మద్యం ప్యాకెట్లను తరలిస్తున్న ఎం జగదీశ్ అనే వ్యక్తిని జీఆర్పీ పోలీసులు అరెస్టుచేశారు. శనివారం ఉదయం బళ్లారి నుంచి తిరుపతి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైల్లో సమోసాలు అమ్మే బకెట్‌లో జగదీశ్ 49 టెట్రాప్యాకెట్లను దాచి తీసుకొస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. గుంతకల్లు రైల్వే స్టేషన్‌లో అతడి బకెట్ నుంచి సమోసాలను తొలగించి పరిశీలించగా రూ.1,960 విలువైన మద్యం ప్యాకెట్లు ఉన్నట్లు కనుగొన్నారు. నిందితుడిని అరెస్టుచేసినట్లు తెలిపారు.

ముగిసిన ఎన్నికల ప్రచారం

● ప్రారంభమైన పంపిణీల పర్వం

గుంతకల్లు, మే11: ఎన్నికల ప్రచార పర్వం శనివారం సాయంత్రంతో ముగిశాయి. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్లు ప్రచార కార్యక్రమాన్ని ముగించారు. ప్రచారాలకు సంబంధించిన ఫొటోలను కూడా సాయంత్రం తర్వాత సోషల్ మీడియాలో పోస్ట్ చేయకుండా నియంత్రించారు. టీడీపీ నుంచి గుమ్మనూరు శ్రీనివాసులు, నారాయణ స్వామి గుంతకల్లు పట్టణంలో ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి జయరాం ప్రచారాల్లో పాల్గొనలేదు. కాగా ప్రచారం ముగియడానికి ఒక రోజు ముందే వైసీపీ తరఫున డబ్బు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనట్లు సమాచారం. పట్టణంలోని ధర్మవరం గేటు, హౌసింగ్ బోర్డు, తిలక్‌నగర్, పాతగుంతకల్లు ప్రాంతాల్లో అధికార పార్టీకి చెందిన కొందరు ఓటుకు రూ.750, గుత్తి, పామిడి పట్టణాల్లో రూ.వెయ్యి చొప్పున పంపిణీ చేసినట్లు తెలిసింది.

బండారు శ్రావణిశ్రీని గెలిపించండి

పుట్లూరు, మే 11: శింగనమల నియోజకవర్గ కూటమి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీని అఖండ మెజార్టీతో గెలిపించాలని మండల నాయకులు ఆయా గ్రామాల్లో శనివారం ప్రచారం చేశారు. బండారు శ్రావణిశ్రీ, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణను గెలిపిస్తే మండలంలో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారన్నారు. ఈవీఎం నమూనాపై ఇంటింటికి తిరిగి అవగాహన కల్పించారు. సుదర్శన్‌నాయుడు, బాలరంగయ్య, కులశేఖర్‌రెడ్డి, పుల్లారెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఓబులాపురం శీనా, విజయ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ఠ బందోబస్తు

తాడిపత్రిటౌన్, మే 11: ఎన్నికల నిర్వహణకు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అడిషనల్ ఎస్పీ రామకృష్ణ తెలిపారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే ట్రబుల్‌మాంగర్లు, రౌడీషీటర్లను బైండోవర్ చేసినట్లు తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎక్కువమంది సిబ్బందిని ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. సమావేశంలో డీఎస్పీ గంగయ్య పాల్గొన్నారు.

చెరువులకు నీరిచ్చి.. ఓటు అడుగుతా..

● మాట నిలబెట్టుకున్న పయ్యావుల కేశవ్

బెళుగుప్ప, మే 11: మండలంలోని చెరువులకు జీడిపల్లి రిజర్వాయరు నుంచి నీరిచ్చాకనే ఓటు అడుగుతానని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ హామీ నిచ్చి, శీర్పి, బెలుగుప్ప చెరువులను కృష్ణాజలాలతో నింపారు. దీంతో బెళుగుప్ప, శీర్పి, ఆవులెన్న గ్రామాల రైతులకు ఎంతో ఊరట నిచ్చింది. ఈ ఏడాది రిజర్వాయరులో నీరున్నా అధికార పార్టీ నాయకులు, రెండు చెరువులను పట్టించుకోలేదు. టీడీపీ హయాంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చొరవతో ఏడాది పాటు రెండు మూడు దఫాలుగా నీరు వదలడంతో సాగు, తాగునీటి సమస్య తలెత్తకుండా రైతులు సంతోషంగా ఉన్నారు. వైసీపీ పాలనలో అవకాశమున్నా ఈ రెండు చెరువులు నింపడానికి చర్యలు తీసుకోనందున వ్యవసాయ బోర్లన్నీ ఎండిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.


నీరు లేక వెలవెలబోతున్న శీర్పి చెరువు

ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం: యర్రిస్వామి, ఆవులెన్న



ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ చొరవతో శీర్పి, బెళుగుప్ప చెరువులను కృష్ణ జలాలతో నింపి ఓటడుగుతానని హామీ ఇచ్చి నెరవేర్చారు. తమకు ఎంతో ఊరటనిచ్చింది. సాగు, తాగునీటి సమస్య తీరింది ఆయనకు ఎప్పటికీ రుణపడి వుంటాం. రిజర్వాయరుకు పూర్తిస్థాయిలో నీరు చేరినా వైసీపీ నాయకులు బెళుగుప్ప చెరువుకు ఒక్కసారి అరకొరగా నీరు వదిలి చేతులు దులిపేసుకున్నారు.

కనీస సౌకర్యాలు కల్పించలేరా: జేసీ

బెళుగుప్ప, మే 11: పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సిబ్బందికి, ఓటర్లకు కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా ఏం చేస్తున్నట్లు అని అధికారులపై ఆర్‌ఓ, జాయింట్ కలెక్టరు కేతన్‌గార్గ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రాల వద్ద బీఎల్వో పేర్లు, సెల్ నెంబర్లు పనిచేయకపోవడం పరిశీలనలో వెలుగు చూసింది. తాగునీటి వసతి, విద్యుత్ సౌకర్యాలు కూడా లేవు. మండల కేంద్రంలో ఇలా వుంటే గ్రామాల్లో పరిస్థితి ఎలా వుంటుందో అర్థమవుతుందన్నారు. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని ఎంపీడీవో సుబ్బరాజును హెచ్చరించారు. తహసీల్దార్ హరినాథ్ రావు, ఏవో పృథ్విసాగర్, ఎంఈవో హరికృష్ణ, ఏఈ సుధాకర్, ఎస్ఐ శివ, ఈవోఆర్డీ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.


బీఎల్వో నంబర్లకు ఫోన్ చేస్తున్న జేసీ

టీడీపీ మాజీ కౌన్సిలర్ భార్య మృతి

గుంతకల్లుటౌన్, మే 11: పట్టణంలోని టీడీపీ మాజీ కౌన్సిలర్ ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ భార్య ధనలక్ష్మి శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న గుంతకల్లు నియోజకవర్గ కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తిలక్‌నగర్‌లోని ఆయన ఇంటికి వెళ్లారు. ధనలక్ష్మి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్, కోడిశీనా పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కూడేరు, మే 11: మండలంలోని కొర్రకోడు గ్రామానికి చెందిన కుంటెన్న చేపల వేటకు వెళ్లి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పయ్యావుల సోదరులు స్థానిక టీడీపీ నాయకులతో ఆ కుటుంబానికి రూ.50 వేలు ఆర్థికసహాయం అందజేశారు. శనివారం కొర్రకోడు గ్రామంలో టీడీపీ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

చీటీల పంపిణీలో జాప్యం

బొమ్మనహాళ్, మే 11: మండలంలో ఓటర్ చీటీల పంపిణీ గందరగోళంగా మారింది. బీఎల్‌ఓలు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయాల్సి ఉండగా కొన్ని గ్రామాల్లో వైసీపీకి చెందిన కొందరు నాయకుల చేతిలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. స్థానిక వైసీపీ నాయకులే బీఎల్‌ఓల అవతారమెత్తినట్లు సమాచారం. బొమ్మనహాళ్ మండలంలోని ఉద్దేహాళ్, దేవగిరి, ఉంతకల్లు తదితర గ్రామాల్లో చీటీలను ఓటర్ల చేతులకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. కొందరు వైసీపీకి చెందిన వారికే చీటీలను పంపిణీ చేస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. దీంతో చాలా మందికి చీటీలు అందలేదని తెలిసింది. ఈ విషయంపై బొమ్మనహాళ్ తహసీల్దార్ రామాంజినమ్మను సంప్రదించగా బీఎల్‌ఓల ద్వారానే ఓటర్ల చీటీలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఎక్కడ అందలేదో వారికి బీఎల్‌ఓల ద్వారా అందజేస్తామన్నారు.

రూ.10 వేలు ఇచ్చినా మెట్టుకు ఓటేయరు

● కూటమి అభ్యర్థి కాలవ

రాయదుర్గం, మే 11: ధనవంతుడుగా ఉన్న వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ఓటుకు రూ.3 వేలు ఇస్తున్నాడని, రూ.10 వేలు ఇచ్చినా ఓట్లు వేయరని కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ధ్వజమెత్తారు. శనివారం ఆయన తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. స్థానికుడని చెప్పుకునే మెట్టు గోవిందరెడ్డి సొంతూరైన ఉంతకల్లులో రిజర్వాయర్ నిర్మించాలనే ఆలోచన కూడా లేదన్నారు. భైరవాన్‌తిప్ప ప్రాజెక్టుకు ఎక్కడ నుంచి నీరు ఇస్తారనే విషయంపై అవగాహన కూడా లేదన్నారు. తన హామీలను కాపీ కొట్టి ప్రచారం ముగించాడన్నారు. 2004 నుంచి 2009 వరకు శాసనసభ్యుడిగా ఉన్న అతను ఉంతకల్లు వద్ద రిజర్వాయర్ నిర్మించాలని ఎందుకు ఆలోచించలేదని నిలదీశారు. నియోజకవర్గంలో ఎక్కడెక్కడ అవసరముందని, వాటిని ఎలా సాధించుకోవాలనే అవగాహన కూడా లేదన్నారు. రాయదుర్గంలో సమర్థుడు, అసమర్థుడు మధ్య జరుగుతున్న పోరాటమన్నారు. 2014లో గెలిచిన నాటి నుంచి 2019 వరకు తన హయాంలో చేసిన అభివృద్ధి గురించి ఎవరిని అడిగినా చెబుతారన్నారు. బీటీపీకి నీటిని మళ్లించే అంశంపై అనర్గళంగా 10 నిమిషాలు కూడా మాట్లాడలేని వ్యక్తిని గెలిపించడం వల్ల ఏ మాత్రం ప్రయోజనం ఉండదన్నారు. తనను గెలిపించి అసెంబ్లీకి పంపితే ప్రజలకు పాలేరులా, జీతగాడిలా పనిచేస్తానన్నారు.

లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్ విడుదల


పోస్టర్ విడుదల చేస్తున్న ఈవో, ఆలయ సిబ్బంది

ఉరవకొండ, మే 11: మండలంలోని పెన్నహోబిలంలో శనివారం లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్లను శనివారం విడుదల చేశారు. ఆలయ ప్రాంగణంలో ఈవో విజయ్‌కుమార్, అర్చకుల ద్వారకానాథాచార్యులు పోస్టర్లను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ 20 నుంచి 31వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆమిద్యాల నుంచి ఉత్సవమూర్తులు పెన్నహోబిలం చేరడంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయన్నారు. 21న ప్రాకారోత్సవం, 22న సింహవాహనోత్సవం, చంద్రప్రభ వాహనోత్సవం, 23న గజవాహనోత్సవం, శేషవాహనోత్సవం, 24 హంసవాహనోత్సవం, 25 హనుమంతవాహనోత్సవం, 26 గరుడ వాహనోత్సవం, కల్యాణోత్సవం, 27 ఐరావతవాహనోత్సవం, 28 రథోత్సవం, 29అశ్వ వాహనోత్సవం, 30 ధ్వజాఅవరోహనం, శయనోత్సవం, 31 ఉత్సవమూర్తులు పెన్నహోబిలం నుంచి ఆమిద్యాలకు వెళ్లటంతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. ఆలయ సిబ్బంది, మారుతి, దీపక్, వెంకటేష్ పాల్గొన్నారు.

కార్లను ఢీకొన్న లారీ

కళ్యాణదుర్గం రూరల్, మే 11: మున్సిపల్ పరిధిలోని ముదిగల్లు బైపాస్ వద్ద రెండు కార్లను అతివేగంగా వస్తున్న లారీ ఢీకొట్టిన ఘటన శనివారం చోటుచేసుకుంది. తాడిపత్రి నుంచి కర్ణాటక రాష్ట్రానికి సిమెంటు లోడుతో వెళ్తున్న లారీ ముదిగల్లు బైపాస్ వద్ద అతివేగంతో వెళ్తూ రెండు కార్లను ఢీకొట్టడంతో అవి బోల్తాపడ్డారు. ఈ ఘటనలో ఎవరికి ప్రాణాపాయం లేకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ కార్యకర్తలపై వైసీపీ నాయకుల దాడి: మున్సిపల్ పరిధిలోని ముదిగల్లు బైపాస్ వద్ద ఓ లారీ రెండు కార్లను ఢీకొంది. అందులో వల్లి గ్రామానికి చెందిన లోకేష్‌రెడ్డి కారు కూడా వుంది. అయితే లోకేష్ రెడ్డి మరో కొంత మంది, వైసీపీ నాయకులు లారీ డ్రైవర్‌ను చితకబాదుతుండగా పక్కనే గొర్రెల కాపరి టీడీపీ కార్యకర్త రమేష్ అడ్డుకోబోయాడు. రెచ్చిపోయిన వైసీపీ నాయకులు నువ్వెందుకు అడ్డు వస్తున్నావంటూ కట్టెలతో బాదడంతో తీవ్ర రక్త గాయాలయ్యాయి. వెంటనే చుట్టుపక్కల వారు చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పట్టణ పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లైయింట్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, బ్రాంచ్-2 అనంతపురం వారు జి.ఉజ్జినప్ప S/o జి.చిన్న నాగప్ప అను పేరున గల ఆస్తి తాకట్టుపై గద్దం నాగరాజు గౌడ్ S/o గద్దం ఉజ్జినప్ప, కొప్పలకొండ, అనంతపురం వారికి ఋణం ఇవ్వదలచు కున్నారు దీనిపై ఎవ్వరికైనా అభ్యంతరాలు, తకరార్లు ఉన్న యెడల7 రోజుల లోపు నాకు గానీ నా క్లైయింట్‌కు గానీ తెలుపగలరు.

షెడ్యూలు

అనంతపురం రి॥డి॥ అనంతపురం సబ్ రి॥డి॥కి చేరిన అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనిసర్వేనెం. 139లో ప్లాట్ నెం. 21.

చెక్కుబంది:-తూర్పు : శ్రీరాములు భూమి, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.23, దక్షిణం:ప్లాట్ నెం. 20.

Y.రామేశ్వర రెడ్డి, అడ్వకేట్,
ATP Cell:9440565907

వైసీపీ కార్యాలయంపై ఎంసీసీ అధికారుల దాడులు..?

ఉరవకొండ, మే 11: పట్టణంలోని వైసీపీ కార్యాలయంపై శనివారం ఎంసీసీ అధికారులు దాడులు చేశారు. ఎన్నికల ప్రచార సమయం ముగిసినా పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుడు వలంటీర్లు, మాజీ వలంటీర్లు, ఇతరులతో సమావేశం నిర్వహించారు. ఈ విషయం ఎంసీసీ అధికారుల దృష్టికి వెళ్లడంతో వైసీపీ కార్యాలయం వద్ద అధికారులు వెళ్లారు. ఎంసీసీ బృందంలోని వీడియో గ్రాఫర్ వీడియో తీసేందుకు ప్రయత్నించగా వైసీపీ నాయకులు అభ్యంతరం తెలిపారు. ఎంసీసీ అధికారులతో వాదనకు దిగారు. అధికారులు అక్కడకు వెళ్లగానే వలంటీర్లు, మాజీ వలంటీర్లు అక్కడ నుంచి వెళ్లిపోయారు.

ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

బొమ్మనహాళ్, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో 13వ తేదీన పోలింగ్ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ వినీత సూచించారు. శనివారం స్థానిక రెవెన్యూ కార్యాలయాన్ని సందర్శించి తనిఖీ చేశారు. ఎన్నికల ప్రక్రియ ఏ విధంగా జరుగుతోందని అధికారులను ఆరాతీశారు.



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647
AJA- 176996

ADMISSIONS

R.R. క్రిష్టియన్ కాలేజి ఆఫ్ నర్సింగ్, కర్నూలు నందు B.Sc (N), P.B. B.Sc (N)/ GNM (స్టాఫ్ నర్స్) & MSRR కాలేజి ఆఫ్ ఫిజియోథెరపి, కర్నూలు నందు (ఫిజియోథెరపి డాక్టర్) కోర్స్ కొరకు మేనేజిమెంట్ కోటా సీట్సు కొరకు సంప్ర : 94402 89937.
AJL-186262

పక్కదారి పట్టిన మద్యం

● ఎగబడ్డ మందుబాబులు
● బార్లలో అధికరేట్లకు విక్రయం

తాడిపత్రిటౌన్, మే11: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఒకరోజు ముందే మద్యం షాపుల్లో మందు కరువైంది. వైన్‌షాపుల్లోకి రాకముందే పక్కదారి పట్టడంతోనే దుకాణాలు మూసివేశారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఎక్కడచూసినా వైన్‌షాపుల వద్ద మందుబాబులు ఎగబడి మరీ దొరికిన మద్యాన్ని తీసుకున్నారు. కొన్నిషాపుల్లో అరగంట, గంటసేపు మాత్రమే విక్రయాలు జరిపి మూసివేశారు. మద్యం దొరకనివారు బార్లలో అధికరేట్లు వెచ్చించి మద్యం కొనుగోలు చేయడం గమనార్హం. పోలింగ్‌ను పురస్కరించుకొని 48గంటల ముందే మద్యంషాపులు, బార్లు మూసివేయాలన్న నిబంధన ఉంది. కానీ కొందరు రెండురోజుల ముందునుంచే పెద్దఎత్తున మద్యం కేసులను గ్రామాలకు తరలించారని సమాచారం. ముఖ్యంగా అధికారపార్టీ నాయకుల కనుసన్నల్లోనే అమ్మకాలు జరుగుతుండడంతో ముందుగానే ఓటర్లకు పంచేందుకు తరలించారని తెలుస్తోంది. అలాగే యల్లనూరు, పుట్లూరు మండలాల్లో మద్యం షాపులు మూతపడడంతో కర్ణాటక నుంచి అక్రమంగా తెచ్చిన టెట్రాప్యాకెట్లు హల్‌చల్ చేస్తున్నాయి.

గుంతకల్లుటౌన్,: పట్టణంలో మధ్యాహ్నానికే మద్యం షాపులు బంద్ అయ్యాయి. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఎన్నికల ప్రచారానికి శనివారం సాయంత్రం 6 గంటలకు తెరపడనున్నది. మద్యం విక్రయానికి 6గంటల వరకు సమయం ఉండగా మద్యం అయిపోయిందని షాపులు మూసివేశారు. ఎప్పుడూ లేని విధంగా మధ్యాహ్నం 2గంటలకే షాపులు బంద్ చేయడంతో ప్రభుత్వంపై మందు బాబులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


తాడిపత్రిలో మద్యం దుకాణం వద్ద ఉన్న మందుబాబులు

గుత్తి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శనివారం మధ్యాహ్నం మద్యం షాపుల వద్ద మందుబాబులతో కిటకిటలాడాయి. శనివారం సాయంత్రం నుంచి సోమవారం సాయంత్రం 7 గంటల వరకు మద్యం షాపులు బంద్ చేయడంతో మద్యం దుకాణాల వద్ద మందు బాబులు క్యూకట్టారు.

ప్రజల ఆశీస్సులే మాకు శ్రీరామరక్ష: జేసీ పవన్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, మే 11: ప్రజల ఆశీస్సులే మా కుటుంబానికి శ్రీరామరక్ష అని, మీ ఆశీర్వాదాలతోనే మా కుటుంబానికి ఇంతటి పేరు ప్రఖ్యాతులు వచ్చాయని, మీ రుణం తీర్చుకోలేనిదని టీడీపీనేత జేసీ పవన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారానికి చివరిరోజు కావడంతో శనివారం ఆయన విస్తృతంగా బహిరంగసభలు నిర్వహించారు. పట్టణంలోని చిన్నబజారు, ఏటిగడ్డపాలెం, సుంకులమ్మపాలెం, తూర్పుపాలెం, అంబేడ్కర్ సర్కిల్, అంబేడ్కర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. ఆయా బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి, నా తమ్ముడు జేసీ అశ్మిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. గత ఐదేళ్లలో తాడిపత్రిలో అభివృద్ధి పడకేసిందన్నారు. వందలాది పరిశ్రమల మూసివేతతో వేలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా మూతపడ్డ పరిశ్రమలను తెరిపిస్తామన్నారు. విదేశాల్లో మంచి యూనివర్శిటీల్లో చదువుకున్న జేసీ అశ్మిత్‌రెడ్డి కావాలో, చదువురాని వ్యక్తి కావాలో ఒక్కసారి ఆలోచిస్తే మీకే అర్థమవుతుందన్నారు. 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో కూడా మరోసారి కూటమి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన అంబికా లక్ష్మీనారాయణ, జేసీ అశ్మిత్‌రెడ్డిలకు అండగా నిలవాలని ప్రజలను ఆయన అభ్యర్థించారు. బహిరంగసభల్లో మాజీ ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి కుమారుడు విరాజ్‌రెడ్డి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి కదిరి శ్రీకాంత్‌రెడ్డి, బీజేపీ నాయకులు రంగనాథ్‌రెడ్డి, గంగాధర్‌యాదవ్, కౌన్సిలర్ విజ్జి, లక్ష్మీనారాయణ, బింగి ప్రభాకర్, కమలమ్మ, రోషన్న, వరదయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.


వృద్ధురాలిని ఓటు అడుగుతున్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లావణ్య


రోడ్‌షోలో మాట్లాడుతున్న పవన్‌రెడ్డి

టీడీపీ అభ్యర్థిని గెలిపించండి: సైకిల్ గుర్తుకు ఓటు వేసి టీడీపీ అభ్యర్థి జేసీ అశ్మిత్‌రెడ్డిని గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పులిచెర్ల లావణ్య ప్రజలను కోరారు. శనివారం మండలంలోని కోమలి, తాతగారిపల్లి గ్రామాల్లో ఆమె ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సూపర్‌సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు.